www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
మంగళవారం 25 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 295 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

- మూల్యాంకనంలో నాణ్యత లేదని పిటిషన్
- పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్,మార్చి 24( వెలుతురు):** గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ 2 లో..

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద కొనసాగుతున్న
# సహాయకచర్యలు

### సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు
### సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):** ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల 2 లో..







## తానా 24 వ మహా సభల్లో పాల్గొనాలంటూ సీఎం కు ఆహ్వానం

- సీఎం రేవంత్ ను కలిసిన తానా ప్రతినిధులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 24:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని సోమవారం నాడు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తెలుగు అసోషియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ) తానా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. జులై 3 నుంచి 5 వరకు అమెరికా లోని మిచిగన్ వేదికగా జరిగే 24వ తానా మహాసభలు (24వ తానా కాన్ఫరెన్స్ )లో పాల్గొనాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆహ్వానం అందించారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి కి స్పందించిన కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్ ,జయంత్ చౌదరిలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 24:** రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు తిరుపతి కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలును ప్రతి రోజు నడిపే ప్రతిపాదన ను పరిశించాల్సిందిగా సంబంధిత డైరెక్టరేట్ ను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదేశించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తంచేశారు,తెలంగాణ రాష్ట్రం లో 7 కొత్త నవోదయ విద్యాలయాలు ప్రారంభించే ప్రతిపాదనలు ఉన్న విషయాన్ని పేర్కొంటూ, రవాణా శాఖ మంత్రి పొన్నం 2 లో..

# కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఏస్టేట్ కంపెనీ కనిపిస్తుంది

- దేవాదాయ భూములను ప్రభుత్వం వెనిక్కి తీసుకోవాలి.
- ప్రభుత్వం మూసి సుందరీకరణ పై స్పష్టత ఇవ్వాలి.
- కొత్త పెన్షన్లు, ఇప్పుడున్న పెన్షలకు అదనంగా
- ఇస్తామన్న పేషన్లు ఎప్పుడు ఇస్తారు.
- సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు ఎప్పటిలోగా చెల్లిస్తారు.
- అసెంబ్లీలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**హైదరాబాద్ వెలుతురు మార్చి 24:** 2021లో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ద్వారా గత ప్రభుత్వం సీతారామ చంద్రస్వామి దేవస్థాన భూమి 1145 ఎకరాలు, సర్వే నెం.1663 నుండి 1672. వందల ఎకరాల ప్రభుత్వ దేవాదాయ భూమిని ప్రైవేటు వ్యక్తులకు పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని



ధారాదత్తం చేశారు. అదే వక్ఫ్ బోర్డు భూములను ఇలా కేటాయించడానికి మాత్రం ధైర్యం లేదు వీరికి. కానీ అప్పనంగా దేవాదాయ భూములను మాత్రం బడా బాబుల కంపెనీలకు కేటాయించారు.తిరిగి ఆయా దేవాదాయ భూములకు రాష్ట్ర ప్రభుత్వం వెనిక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.TSIIC రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో 1022 ఎకరాల భూమిని కూడా పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని ఇండస్ట్రీ వ్యక్తులకు అప్పగించారు. ఇలా వేల ఎకరాల దేవాదాయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రైవేటు కంపెనీకి చెందిన వ్యక్తులకు అప్పగించడం బాధాకరం.

### పంచాయతీరాజ్ అంశంలో కూడా....

కొత్త పెన్షన్లు ఎప్పుడు ఇస్తారు, అలాగే ఎన్నికల హామీలో మీరిచ్చిన 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తారో ఈ ప్రభుత్వం స్పష్టం చేయాలి. ఒంటరి మహిళలు, వృద్ధులు, వితంతువులు, బీడి కార్మికులు, HIV బాధితులు, ఇతర పెన్షన్ దారులంతా ఎన్నికల్లో పెంచుతామని 2 లో..

## అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు

**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశ్ఖాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

## కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ



- మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై చర్చ
- సిఎం రేవంత్, భట్టి తదితరుల రాక

**న్యూఢిల్లీ,మార్చి 24( వెలుతురు):** కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు దిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. దిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ 2 లో..

## జగదీశ్‌రెడ్డి సస్పెండ్ ఎత్తేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు వినతి



**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):** సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు. శాననసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే 2 లో..

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- ఏప్రిల్ 23న పోలింగ్.. 25న ఫలితాలు

**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామి నేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

## ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి

- ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా
- అసెంబ్లీలో గళమెత్తిన అక్బరుద్దీన్



**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):** ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి..ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా అంటూ అసెంబ్లీలో అక్బర్దీన్ గళమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో తన ప్రత్యేక శైలిలో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, అవి అమలయ్యే విధానం, ప్రజలకు అందే ప్రయోజనాలను ఉద్దేశించి ఆయన నేరుగా ప్రభుత్వ తీరును ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. 2 లో..

## రూ.5258.68 కోట్లతో టిటిడి వార్షిక బడ్జెట్

- ఇతరదేశాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణం
- ఇందుకోసం టిటిడి కొత్తగా ట్రస్ట్ ఏర్పాటు
- టిటిడిలో అన్యమత ఉద్యోగుల తొలగింపు
- టిటిడి పాలకమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు



**తిరుమల,మార్చి24( వెలుతురు):** 2025-26వ సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను రూ.5258.68 కోట్లతో టిటిడి పాలకమండలి ఆమోదించింది. పాలకమండలిలో తీసుకున్న 2 లో..

## రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లు

- వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు
- అడవుల్లో మంటలు వ్యాపించకుండా అప్రమత్తం
- అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి,మార్చి 24( వెలుతురు):** వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి లేకుండా మందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మరోవైపు, వేసవిలో తరచూ అడవుల్లో మంటలు వ్యాపించిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో.. అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా ఉండాలన్నారు.. డ్రోన్లతో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎండ తీవ్రతపై ఎప్పటికప్పుడు ప్రజలను అలర్ట్ చేయాలని అధికారులకు సూచించారు. రోజువారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ మేరకు వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్యారోగ్య శాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదని స్పష్టం చేశారు.. ముందస్తు జాగ్రత్తలతో తీసుకోవడం ద్వారా వడదెబ్బ మరణాలు తగ్గించాలన్నారు. తీవ్ర వడగాలులు వీచే అవకాశమున్న ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు డ్రోన్లతో పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం సూచించారు. పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం జరగాలని ఆదేశించారు.. ఇక, ఎండల తీవ్రత దృష్ట్యా.. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని స్పష్టం చేశారు.. ఎండ వేడిమికి విద్యార్థుల్లో డీహైడ్రేషన్ ముప్పును నివారించేందుకు వీలుగా స్కూళ్లలో వాటర్ బెల్ మోగించాలని తెలిపారు.



(మొదటి పేజీ తరువాయి..)

### ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయకచర్యలు

ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు– ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జెక్టులుంటే 12 సబ్జెక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్–1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ–జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్–1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్–1 మెయిన్స్ ఫలితాలతో పాటు– గ్రూప్–2, గ్రూప్–3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్–2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్–3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్–2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్–3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్–3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్–3 ఫలితాలను టీ–జీపీఎస్సీ విడుదల చేసింది.

### మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి కి స్పందించిన కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్ ,జయంత్ చౌదరిలు

ప్రభాకర్ విజ్ఞాపన మేరకు హన్మకొండ జిల్లా వంగర లో నవోదయ విద్యాలయం ప్రారంభించే ప్రతిపాదనను పరిశీలిస్తామని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌధురి తెలిపారు, దీనికి ప్రభుత్వం తరుపున హర్షం తెలుపుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ, రైలు సౌకర్యం బలోపేతం కావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్న కేంద్ర మంత్రులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు,

## కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. కాగం÷–రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్టపికే మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాలను ఆకళింపుచేసుకుని పెద్దలకు నివేదిక అందించారని అంటున్నారు.

### జగదీశ్‌రెడ్డి సస్పెండ్ ఎత్తేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు వినతి

వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

## ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి

అసెంబ్లీలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరు ఫేకులు గురించి ఒక కథను వినిపించారు. ఈ కథ ప్రభుత్వాలు చేసే వాగ్దానాలను నమ్మే పరిస్థితి ఎంత అసాధారణంగా మారిందో చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తుంటాయి. అయితే, ఆ హామీలను నెరవేర్చడానికి అవసరమైన నిధులు లేవు. 'ఇది చేస్తాం, అది ఇస్తాం' అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతోందని ఆయన అన్నారు. కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను ఎవరినీ లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం లేదు, కానీ మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడం లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా, ప్రభుత్వ విధానాలను పునఃసమీక్షించి, అసలు లబ్దిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు పరిశీలనాత్మకంగా, ప్రజలకు నిజమైన ప్రయోజనం కలిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## తప్పుడు బెయిల్‌పై విచారించిన కోర్టు

**అమరావతి, మార్చి24( వెలుతురు):**

బోరుగడ్డ అనిల్‌పై సోమవారం అనుబంధ పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. కోర్టు నిర్దేశించిన సమయంలోపు జైలు అధికారుల ముందు ఎందుకు హాజరుకాలేదో వివరణ ఇవ్వాలని బోరుగడ్డను హైకోర్టు ఆదేశించారు. అలాగే తప్పుడు ధృవపత్రం సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైనంపై విచారణ నివేదికలను సీల్డ్ కవర్లో కోర్టు ముందు ఉంచాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఏపీ హైకోర్టు వారం రోజులకు వాయిదా వేసింది. తన తల్లి ఆరోగ్య సమస్యలతో చెన్నై ఆస్పత్రిలో ఉన్నారని.. తనకు బెయిల్ ఇవ్వాలంటూ గతంలో హైకోర్టులో బోరుగడ్డ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో కోర్టు బోరుగడ్డకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే ఈ పిటిషన్ దాఖలు చేసిన సమయంలో గుంటూరుకు చెందిన ఓ డాక్టర్ ఇచ్చిన రిపోర్టును కోర్టుకు సమర్పించారు బోరుగడ్డ. తరువాత ఆ సర్టిఫికెట్‌పై పోలీసులు విచారణ చేయగా, అది ఫేక్ డాక్యుమెంట్‌గా తేలింది. దీంతో బోరుగడ్డ వెంటనే లొంగిపోవాలని, జైలు వద్దకు రావాలని పోలీసులు చెప్పగా అతడు ఆలస్యంగా అక్కడకు చేరుకున్నారు. దీనిపై పోలీసులు ప్రశ్నించగా.. వేర్వేరు కారణాలు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో బోరుగడ్డపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా. అనుబంధ పిటిషన్‌పై ఈరోజు న్యాయస్థానం విచారించింది. నిర్దేశించిన సమయంలోపు ఎందుకు హాజరుకాలేదో వివరణ ఇవ్వాలని అటు బోరుగడ్డ అనిల్‌కు ఆదేశం ఇవ్వడంతో పాటు.. తప్పుడు ధృవపత్రాలు సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైనంపై కూడా పూర్తి స్థాయి నివేదికను సీల్డ్ కవర్‌లో అందించాలని పోలీసులను కోర్టు ఆదేశించింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం రియలెస్టేట్ కంపెనీగా కనిపిస్తుంది

చెప్పిన పెన్షన్ కోసం రాష్ట్రంలో అనేకమంది ఎదురుచూస్తున్నారు. దీనిపై మంత్రి గారు సమాధానం చెప్పాలి. ఈ వేసవి కాలంలో అనేక గ్రామాల్లో తాగునీరు సమస్య ఎదురౌతుంది. ప్రజలు భగీరథ నీరు ఎలాగో తాగడం లేదు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి.

మాజీ సర్పంచ్లు వాళ్ళ బిల్లుల కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఎందరో మంది సర్పంచ్ లు ఆత్మ హత్య చేసుకున్నా ప్రభుత్వానికి మాత్రం చలనం లేదు. సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు ఎప్పటిలోగా చెల్లిస్తారు మంత్రిగారు సమాధానం చెప్పాలి. గ్రామాల్లో సైతం పంచాయతీ సెక్రటరీ ఇబ్బందులు పడుతూ తమ సొంత డబ్బులతో చిన్న చిన్న సమస్యలు పరిష్కరిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక అనేక ఇబ్బందులు తలెత్తుతున్నయి.

**హైడ్రా పేరుతో హైడ్రామా చేసారు.**

హైడ్రా పేరుతో వందల ఇళ్ళు కూల్చి అట్టడుగు బడుగు బలహీనర్గాల ప్రజలను నిరాశ్రయులను చేసారు. ఇప్పటికే పలు మార్లు హైడ్రా పట్ల హైకోర్టు సైతం సీరియస్ అయింది. మూసి పునరుజ్జీవ ప్రాజెక్టు కాదు...కాంగ్రెస్ కమీషన్ల ప్రాజెక్టు. ఈ ప్రభుత్వం ఎన్నికల వేల ఎన్నో హామీలు ఇచ్చి వాటిని పట్టించుకోకుండా మేనిఫెస్టో లో లేని అంశాన్ని తెరమీదకు తెచ్చి కమీషన్లు దండుకోవడంకోసమే అని అన్నారు. మూసి పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన ప్రజల ఇళ్లను కూల్చి వారికి ఏ విధమైన నష్టపరిహారం ఇస్తారు ప్రభుత్వం చెప్పాలి. మూసి ప్రక్షాలన పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా కేటాయించిన 1500 నిధులు దేనికి కేటాయిస్తారు అనే అంశం పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. అలవికాని హామీలు ఇచ్చి ఎలా నెరవేరుస్తారు అంటే, ఇంటర్ నేషనల్ ఫండింగ్ తెస్తామని మంత్రి జూపల్లి గారు అనడం సబబు కాదు, ఇంటర్నేషనల్ ఫండింగ్ ఎలా తీస్తారో సభకు తెలియజేయాలని బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.

## నేటినుంచి రెండురోజులు కలెక్టర్ల సదస్సు

- ప్రభుత్వం పథకాలు...వివిధ అంశాలపై చర్చ
- ప్రారంభ ఉపన్యాసం చేయనున్న సిఎం చంద్రబాబు

**అమరావతి,మార్చి24( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేందుకు మరింత పకడ్బందీగా ముందుకు తీసుకుని వెళ్లాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలో రెండురోజుల పాటు అమరావతిలో కలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల సదస్సు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం భావించింది.. దీనిలో భాగంగా ఇప్పటికే కుటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు కలెక్టర్ల సదస్సు నిర్వహించిన ప్రభుత్వం.. రెండు రోజులు పాటు మరోసారి సదస్సు నిర్వహిస్తోంది.. వచ్చే ఏడాది నాటికి 15 శాతం వృద్ధి సాధనే లక్ష్యంగా మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటుకలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ఇందులో వివిధ పథకాల అమలు, శాంతిభద్రతలు, వేసవి తాగునీటి సమస్య మొదలు అనేక అంశాలను చర్చించనున్నారు. సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ సదస్సు జరగనుంది.. గతానికి భిన్నంగా కలెక్టర్ల సదస్సు నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. పి.ఫోర్ కార్యక్రమంపై ప్రత్యేక చర్చ జరగనుంది.. రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల్లో తీసుకోవాల్సిన చర్యలు.. పాలనలో మార్పులు.. పీ 4 సంక్షేమ పథకాలు ప్రధాన అజెండాగా రెండు రోజుల పాటు– కలెక్టర్ల సమావేశం జరగనుంది. పీఎం సూర్య ఘర్ పేరుతో ప్రతి



నియోజకవర్గంలో 10 వేల ఇళ్లపై రూఫ్ టాఫ్ లు ఏర్పాటు– చేయడంపై కూడా ప్రభుత్వం ఈ సదస్సులో ఫోకస్ పెట్టింది.. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణ పై నివేదికలు సిద్ధం అయ్యాయి.15 శాతం వృద్ధే లక్ష్యంగా రానున్న ఏడాది కాలానికి రాష్ట్రంలోని 26 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలను రెండు రోజుల పాటు– అమరావతిలో జరిగే కలెక్టర్ల సమావేశంలో ఆవిష్కరించనున్నారు.. రెండు రోజుల ఈ సమావేశంలో మొదటి రోజు 9,రెండో రోజు 17 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు.. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రజెం–టె–షన్ ఇవ్వనున్నారు.. ప్రతి జిల్లాకు 20 నిమిషాలు కేటాయించారు.. ఇందులో 10 నిమిషాలు కార్యాచరణ ప్రెజెంటేషన్, ఐదు నిమిషాలు సమస్యల వివరణ, ఇంకో ఐదు నిమిషాలు వాటిపై చర్చించనున్నారు.. తమ జిల్లాల్లో వివిధ సమస్యలను కలెక్టర్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నారు. మొదటి రోజు భూముల వ్యవహారాలు, భూ సర్వేపై సీపీఎల్ఏ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. ఇప్పటికే రాష్ట్రంలో గత 5ఏళ్ల అనేక అక్రమాలు జరిగాయని భావించిన ప్రభుత్వం.. భూ అక్రమాలు చోటు– చేసుకున్న జిల్లాలలో జిల్లా ఇంచార్జ్ మంత్రులు నుండి నివేదికలను గత సమావేశంలో కోరారు.. ఈ సమావేశంలో వాటిపైన చర్చిం చనున్నారు.. వీటితో పాటు– నగర వనాలు, పచ్చదనం, ఎకో టూరిజంవంటి అంశాలపై అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల కార్యదర్శుల ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. పీ4 కార్యక్రమంపై ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి వివరించనున్నారు.. ఇక, వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. మరోవైపు, సీఎం చంద్రబాబు కీలకంగా భావిస్తున్న పీఎం. సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో పది వేల రూఫ్–టాప్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటు– ప్రణాళిక పై ఇంధన శాఖను కూడా నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికే విజయానంద్ ప్రజెంటేషణ్ ఇవ్వనున్నారు. తన తొమ్మిది నెలల పరిపాలన తీరుతెన్నులపై ప్రజాభిప్రాయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వివరించనున్నారు. రెండో రోజు సాయంత్రం 5 గంటల తరువాత గంట సేపు శాంతిభద్రతల పై చర్చించనున్నారు. సీఎం ముగింపు ఉపన్యాసం చేయనున్నారు.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెడుతోంది.. గంజాయి.. మాదక ద్రవ్యాలు.. డ్రగ్స్ ఇలాంటి వాటి విషయంలో సీరియస్ యాక్షన్ ఉండాలని ఎస్పీలకి సీఎం దిశా నిర్దేశం చేయనున్నారు...

## అమరావతిలో జార్జియా వర్సిటీ

- రాష్ట్రప్రభుత్వంతో కీలక ఒప్పందం

**అమరావతి,మార్చి24( వెలుతురు):**

అమెరికాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ జార్జియా నేషనల్ యూనివర్సిటీ అమరావతిలో కాలుమోపనుంది. ఇక్కడి విద్యార్థులకు అమెరికా తరహా ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం ఈ మేరకు జార్జియాతో ఒప్పంద చేసుకుంది.ఈ మేరకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. ఉండవల్లిలోని నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్‌యూ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం అమరావతిలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ– స్థాపించడానికి జీఎన్‌యూ సుమారు రూ. 1,300 కోట్లు– పెట్టుబడి పెట్టనుంది. ఈ ఒప్పందంతో 500 మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో అమరావతిలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ ముందుకొచ్చింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. జీఎన్‌యూతో ఒప్పందం రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందన్నారు.

విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్య ప్రమాణాలను మెరుగుపర్చడం, గ్లోబల్ ఎక్స్‌పోజర్, పాఠ్యాంశాలను మెరుగుపర్చడం, అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడం, పరిశోధన, నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యమని లోకేశ్ వెల్లడించారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన టెక్నాలజీ, బిజినెస్, హెల్త్ కేర్ రంగాల్లో విద్యార్థులకు జీఎన్‌యూ నైపుణ్యాలను అందిస్తుందన్నారు.

## శ్రవణ్ రావుకు సుప్రీంలో ఊరట

- అరెస్ట్ చేయొద్దంటూ ఉత్తర్వులు
- విచారణకు హాజరు కావాలని ఆదేశం

**న్యూఢిల్లీ,మార్చి 24( వెలుతురు):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు ఊరట లభించింది. విదేశాల నుంచి భారత్ వచ్చేందుకు ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం నుంచి ఊరట లభించడంతో ఈవారం చివర్లో శ్రవణ్ రావు హైదరాబాద్ రానున్నారు. అయితే పోలీసుల విచారణకు హాజరుకావాలని, విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. శ్రవణ్ రావు 48 గంటల్లో శ్రవణ్ రావు ఇండియాకు వస్తారని సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు కోర్టుకు తెలిపారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు రాగా, శ్రవణ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ క్రమంలో శ్రవణ్‌కు సుప్రీం స్వల్ప ఊరట కల్పిస్తూ.. శ్రవణ్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు ఇచ్చింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌కు సుప్రీం ఆదేశించారు. కచ్చితంగా విచారణకు హాజరుకావాల్సిందే అని స్పష్టం చేసింది. విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు వచ్చేందుకు శ్రవణ్‌ను అరెస్ట్ చేయకుండా సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యూరోకాట్‌లో హైకోర్టు న్యాయమూర్తుల అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ రావు నిందితుడిగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టులో ముందుస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. అందుకు ధర్మాసనం నిరాకరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టును శ్రవణ్ రావు ఆశ్రయించారు. దీంతో జస్టిస్ బి.వి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు పిటిషన్ విచారణకు వచ్చింది. శ్రవణ్‌ను అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇక 48 గంటల్లోనూ శ్రవణ్ అమెరికా నుంచి భారత్‌కు చేరుకుంటారనే విషయాన్ని కూడా కోర్టుకు తెలియజేశారు. పోలీసులు ఏమైనా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారాని కోర్టు ప్రశ్నించగా.. అలాంటిదేమీ లేదని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు.

## బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసునమోదు

**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):**

సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. వారందరిని నిందితులుగా చేర్చి మియాపూర్ కోర్టులో మెమో దాఖలు చేశారు. యాప్‌ల యజమానులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.




## రూ.5258.68 కోట్లతో టిటిడి వార్షిక బడ్జెట్

నిర్ణయాలనుటీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వెల్లడించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి వేరేచోట భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. అలిపిరి వద్ద ఉన్న 35.24 ఎకరాలతో పాటు–15ఎకరాల టూరిజం భూమిని టీటీడీ స్వాధీనం చేసుకొని.. ప్రత్యామ్నాయంగా 50ఎకరాల భూమిని మరో ప్రదేశంలో ప్రభుత్వానికి కేటాయిస్తామని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సోమవారం చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవాణి ట్రస్టుతో పాటు నూతనంగా ఏర్పాటు చేయబోయే మరో ట్రస్టు ద్వారా వచ్చే విరాళాలతో ఈ ఆలయాలను నిర్మిస్తామని అన్నారు. శ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేకంగా కమిటీని నియమిస్తున్నామని చెప్పారు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను తొలగిస్తామని ప్రకటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలరాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని, ఇందుకు ఇప్పటికే పలువురు సీఎంలు ఆలయ నిర్మాణాలకు ఆమోదం తెలిపారని గుర్తుచేశారు. ఏపీలో పలు చోట్ల నిలిచిపోయిన దేవాలయాలను పునర్ నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయించామని నాయుడు వెల్లడించారు. పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. సైన్స్ సిటీకి కేటాయించిన 20 ఎకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సుపథం ద్వారా దర్శనం కల్పిస్తామని ప్రకటించారు. లైసెన్స్ లేని హ్యాకర్ల నిర్మూలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉద్యోగుల నేమ్ బ్యాడ్జులు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొడంగల్, సికింద్రాబాద్, కరీంనగర్‌లలో నూతనంగా ఆలయాలు నిర్మిస్తున్నామని ప్రకటించారు. 180 మంది కాంట్రాక్టు లెక్చరర్‌లకు జీత భత్యాల పెంపుపై కమిటీ వేశామని చెప్పారు. వికలాంగులు, వృద్ధులకు అఫ్‌లైన్‌లో టికెట్స్ జారీపై కమిటీ వేశామని అన్నారు. పాత ఆగమ సలహా మండలిని రద్దు చేశామని.. త్వరలోనే నూతన కమిటీని నియమిస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేశామని అన్నారు. గూగుల్ సంస్థ ద్వారా తిరుమల కార్యకలాపాల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తున్నట్లు బీఆర్ నాయుడు పేర్కొన్నారు. సమావేశంలో ఇవో, జెఇవో తదితరులతో పాటు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ బి సి 41.6 కిలో మీటర్లు

- రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి

- 9.5 కిలో మీటర్లు పెండింగ్ పనులు
- ప్రమాద సంఘటన లో చిక్కుకున్న వారిని వెలికి తీయడానికి జరుగున్న చర్యలు
- ఎల్ఆర్ఎస్ కు గడువు పెంపు లేదు



**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 24:**
ఎస్ ఎల్ బీసీ మొత్తం 41.6 కిలో మీటర్లు ఉంటుందని మంత్రి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు, ఇంకా ఎస్ ఎల్ బీ సి 9.5 కిల్లో మీటర్ల పెండింగ్ ఉందనీ మంత్రి తెలిపారు, ఎక్కడైతే పెండింగ్ పడిందో అక్కడ మాన్యువల్ గా చెయ్యాల్సి ఉంటుందనీ ఆయన తెలిపారు,దాదాపు అర కిలోమీటర్ ఉంటుంది, అక్కడికి మాన్యువల్ గా అయ్యితే దాదాపు ఒక కిలో మీటర్ తవ్వాల్సి వస్తుందనీ మంత్రి శ్రీనివాసరెడ్డి తెలిపారు, ప్రమాద ఘటనలో చిక్కుకున్న మృత దేహాలను వెలికి తీస్తామనీ అందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు, ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుందనీ మంత్రి పేర్కొన్నారు, రాష్ట్రంలో 10,956 విఆర్ ఓ పోస్టులకు మంజూరు ఇచ్చామనీ, ఇంటర్ విద్యా అర్హతగా పెట్టామనీ వెల్లడించారు, ఎల్ ఆర్ ఎస్ కు ఆశించిన స్పందన ఉందనీ చెప్పారు, ఎల్ ఆర్ ఎస్ ను పొడిగించాలన్న ఆలోచన ఇప్పటివరకు లేదన్నారు, ఎల్ ఆర్ ఎస్ పేమెంట్ అయ్యాక సింగల్ కేసు కూడా మిస్ అవ్వదన్నారు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఎల్ ఆర్ ఎస్ క్రమబద్దీకరణ కు ధ్రువీకరణ పత్రం వస్తుందనీ మంత్రీ పొంగులెటి శ్రీనివాసరెడ్డి తెలిపారు, గతంలో లేఔట్ లో 10శాతం రిజిస్ట్రేషన్ అయ్యితే మిగిలినవి ఎల్ ఆర్ ఎస్ అవుతాయనీ ఎల్ ఆర్ ఎస్ చెయ్యకపోతే కొందరు సబ్ రిజిస్ట్రార్లు ఇష్టానుసారం చేసి సస్పెండ్ అవుతున్నారనీ ఆయన అన్నారు,దానిని దృష్టి లో ఉంచుకుని ఎల్ ఆర్ ఎస్ ను తెచ్చామనీ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్ చాట్. ఎల్ ఆర్ ఎస్ స్కీమ్ మార్చ్ 31 వరకు గడువు ఉంది. ఆ లోగా చేసిన వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామన్నారు ఎల్ ఆర్ ఎస్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు పర్మిషన్ కావాలన్నప్పుడు 100 శాతం ఎల్ ఆర్ ఎస్ కట్టాల్సి ఉంటుంది. త్వరలో.. భూవ్యాలు పెంచబోతున్నామ న్నారు త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ సర్వేయర్ ను నియమిస్తాం. అలాగే లైసెన్డ్ సర్వేయర్ లకు అవకాశం ఇస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా.. 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్ లకు అవకాశం ఇస్తాం. వీరికి ట్రయినింగ్ ఇస్తాం.నాకు, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మధ్య ఎలాంటి సమస్య లేదు. నాకు ఏ ఎమ్మెల్యే తో సమస్య లేదు. నేను ఏ వ్యక్తి కి జన్యున్ గా లేకుండా చేయను. ఎమ్మెల్యే అనిరుద్ చెబుతున్న అభిమన్యు రెడ్డి అనే వ్యక్తి ఎవరో నాకు తెల్వదు సాదాబైనామల విషయంలో కొత్త దరఖాస్తులను స్వీకరించము. పాత దరఖాస్తు లలో 13 లక్షల దరఖాస్తు లను గత ప్రభుత్వం రిజక్ట్ చేసింది. రిజెక్ట్ చేసిన వారికి అపిలేట్ అధారిటిలో ఆపిల్ చేసుకోవచ్చు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్ల కు కేంద్రం 1.50 లక్షలు మాత్రమే కేంద్రం ఇస్తుంది. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. రూరల్ ఏరియాకు సంబందించి కేంద్రం ఇంకా క్లారిటీ ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# వడగండ్ల వాన బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- రాష్ట్రంలో వడగండ్ల వాన బాధిత రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారాన్ని అందించాలని డిమాండ్
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పాయల్ శంకర్







**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 24:**
అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పాయల్ శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వడగండ్ల వాన బాధిత రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారాన్ని అందించాలని డిమాండ్, వడగండ్ల వాన వల్ల రైతులందరూ నష్టపోతే ఈ పరిస్థితి వివరిద్దామని నష్టపోయిన పంటలు తీసుకు వస్తే అడ్డుకుంటున్నారని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మండిపడ్డారు, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకపోదామంటే.. అసెంబ్లీ మీద బాంబులు తెచ్చినట్టు భావించి మార్షల్ అడ్డుకున్నారనీ అన్నారు, వాస్తవాలు ఎక్కడ బయట పడతాయని మీడియా ముందుకు తీసుకొస్తే ప్రజలందరికీ తెలుస్తదని అడ్డుకుంటున్నారనీ పాయల్ శంకర్ మండిపడ్డారు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఫసల్ బీమాలోస్వామ్యం అయితే పంట నష్టపోయిన వాళ్లకి లక్ష రూపాయల పరిహారం వస్తుండే ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి నష్టపోయిన వాళ్లకి 30 వేల చొప్పున పరిహారం అందించాలనీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు, పోయిన బడ్జెట్లో పసల్ బీమాకి నిధులు కేటాయించి ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు, శాసనసభను వేదిక చేసుకుని రైతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమనీ ఆయన విమర్శించారు, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రైతులను ఆదుకునే ప్రయత్నం ప్రభుత్వం చేయాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, వెంకట రమణారెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ రామారావు పటేల్ పాల్గొన్నారు.
పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్యే
పంట నష్టంపై మేము నిరసన తెలుపుతుంటే మార్షల్స్ అడ్డుకోవడం సరికాదు
మార్షల్స్ పై స్పీకర్ చర్య తీసుకోవాలి రాష్ట్రవ్యాప్తంగా రెండు మూడు రోజులుగా వడగండ్లు, ఈదురు గాలుల వల్ల అపార పంట నష్టం జరిగింది ఎకరానికి 30 వేలు నష్టపరిహారం చెల్లించాలి రాష్ట్రంలో ఫసల్ భీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం

# వినూత్నసంస్కరణతో కొత్త పుంతలుతొక్కుతున్న పౌర సరఫరాల శాఖా

**హైదరాబాద్ వెలుతురు 24 మార్చి , 2025:**
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చౌక ధరల దుకాణాలు. డిజిటల్ మానటిరింగ్ తో రైతు సంక్షేమానికి చర్యలు. నాణ్యతా ప్రమాణాలలో కఠినమైన చర్యలు. ఫిలిప్పీన్స్ ప్రభుత్వంతో బియ్యం ఎగుమతి ఒప్పందం. పి.డి.ఎస్ బియ్యంపై గట్టి నిఘా. 409 కోట్ల విలువైన పి.డి.ఎస్ బియ్యం పట్టివేత . వరి కొనుగోలులో వినూత్న ప్రక్రియ వాతావరణనుగుణంగా ధాన్యం కొనుగోలు. ధాన్యం కొనుగోలులో స్కాచ్ అవార్డ్ కైవసం చేసుకున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖా . రూట్ ఆప్టిమైజేషన్ 12 నుండి 15 కోట్ల ఆదా –ఐ. ఐ. యం రాయపూర్ లో జరిగిన అంతర్జాతీయ సెమినార్ లో డి.ఎస్.చవాన్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ చౌక ధరల దుకాణాలు అనుసంధానం చెయ్యడంతో అవకతవకలను కట్టడి చెయ్యగలిగామని ఆయన స్పష్టం చేశారు. ఐ. ఐ. యం రాయపూర్ లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. మారుతున్న పరిస్థితులకనుగుణంగా పౌర సరఫరాల శాఖలో తీసుకొచ్చిన మార్పులు ఇప్పుడు దేశానికే రోల్ మోడల్ గా మారాయన్నారు. తద్వారా ఆహారభద్రత అంశంలో ఎటువంటి ఆటంకాలు ఏర్పడకుండా మార్గం సులువుగా మారిందని ఆయన చెప్పారు వినూత్న సంస్కరణలతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖా యావత్ భారత దేశంలోనే అగ్ర భాగంలో నిలిచిందన్నారు ప్రధానంగా ధాన్యం కొనుగోలు సమయంలో మారుతున్న వాతావరణ పరిస్థితులకనుగుణంగా జరిపిన కొనుగోలుకు స్కాచ్ అవార్డ్ రావడం ఇందుకు నిదర్శనంగా



మారిందన్నారు అంతే గాకుండా డిజిటల్ మానటిరింగ్ తో రైతు సంక్షేమానికి తీసుకున్న చర్యలను సెమినార్ లో పాల్గొన్న పలు రాష్ట్రల ప్రతినిధులు ప్రశంసించారన్నారు నాణ్యతా ప్రమాణాలు కఠినంగా పాటించడంతో అక్రమాలకు తావు లేకుండా పోయిందన్నారు. సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వివిధ రాష్ట్రాల స్వాగతిస్తూనే ఆహార భద్రత విషయంలో తెలంగాణా ప్రభుత్వం పేదల పట్ల చూపుతున్న మక్కువకు అద్దం పడుతుందని పలువురు కొనియాడారని ఆయన చెప్పుకొచ్చారు అంతే గాకుండా ఫిలిప్పీన్స్ కు బియ్యం ఎగుమతికై రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం రాష్ట్ర పౌర సరఫరాల శాఖాలో ఒక మైలు రాయిగా నిలిచి పోతుందన్నారు ప్రధానంగా దారి మల్లుతున్న పి.డి.ఎస్ బియ్యంపై పెట్టిన గట్టి నిఘాతో 409 కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం పట్టుకున్నామన్నారు అన్నింటికీ మించి రూట్ ఆప్టిమైజేషన్ తో రాష్ట్ర పౌర సరఫరాల శాఖా 12 నుండి 15 కోట్ల రూపాయలను ఆదా చేసిందన్నారు. వీటన్నింటికి ప్రధాన కారణం రాష్ట్ర పౌర సరఫరాల శాఖలో తీసుకొచ్చిన మార్పులేనని చౌహన్ పునరుద్ఘాటించారు

# ఎంఎంటీఎస్ బాధితురాలికి అండగా బీజేపీ




**యశోద ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించిన బీజేపీ ఎమ్మెల్యేలు**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పాయల శంకర్, పాల్వాయి హరీష్, రామారావు పటేల్**

**బాధితురాలికి భరోసా ఇవ్వడంతోపాటు నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 24:**
నిన్న ఎంఎంటీఎస్ రైలులో ప్రయాణిస్తున్న 22 ఏళ్ల యువతిపై దాడి చేసిన దుర్మార్గులను అరెస్ట్ చేయకపోవడం బాధాకరమని బీజేపీ ఎమ్మెల్యేలు పాయల శంకర్, పాల్వాయి హరీష్, రామారావు పటేల్ మండిపడ్డారు. బాధితురాలి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును సైతం వారు ఖండించారు. సోమవారం రోజున సాయంత్రం బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డితో కలిసి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి విచ్చేసిన ఆయా ఎమ్మెల్యేలు బాధితురాలని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీయడంతోపాటు ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఇంత దుర్మార్గం జరిగినా నిందితులను అరెస్ట్ చేయలేదని, ఈ విషయంలో ప్రభుత్వం నుండి సరైన స్పందన కూడా లేకపోవడం శోచనీయమన్నారు. ఆడపిల్లపై అఘాయిత్యానికి ప్రయత్నించారని తెలిసిన వెంటనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని స్పందించిన తీరు అభినందనీయమన్నారు. బీజేపీ పక్షాన బాధితురాలికి అన్ని విధాలా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. బండి సంజయ్, శిల్పారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మెరుగైన చికిత్స కోసం బాధితురాలిని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బాధితురాలిపై దాడి చేసిన ఆగంతకులను పట్టుకుని శిక్షించకపోవడం, కనీసం బాధితురాలికి తగిన వైద్య, ఆర్థిక సాయం కూడా చేయకపోవడం క్షమించలేనిదని మండిపడ్డారు. ఇకనైనా వెంటనే ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించిన తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేశారు.

# పౌరసరఫరాల సంస్కరణలు దేశానికే ఆదర్శం

- 15 నెలలో అద్భుత ప్రగతి
- అక్రమార్కులపై ఉక్కుపాదం
- రూ. 409 కోట్ల విలువైన బియ్యం స్వాధీనం
- ఐఐఎం సదస్సులో పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 24:**
ఏడాదిన్నర కాలంగా పౌరసరఫరాల శాఖలో చేపట్టిన సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ అన్నారు. పౌరసరఫరాల విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రజలకు చేరువ చేశామని , ప్రజా పంపిణీ ద్వారా పేదలకు నాణ్యమైన సరుకులను సకాలంలో అందించడమే కాకుండా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరుపుతున్నామని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు జరుపుతున్నామని తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా మరియు సిఎంఆర్ ఎగవేసిన మిల్లర్లపై ఉక్కు పాదం మోపుతున్నామని, గత 15 నెలల్లో రూ. 409 కోట్ల విలువచేసే బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.
ఛత్తీస్గఢ్ రాజధాని రాయపూర్లోని ఐఐఎంలో జరిగిన అంతర్జాతీయ నాయకత్వ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ చౌహాన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన 15 నెలల కాలంలో తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖలో చేపపట్టిన సంస్కరణలు, వాటి ఫలితాలను వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతమేరకు వినియోగించుకొని అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, వంద శాతం రూట్ ఆప్టిమైజేషన్ మైలురాయిని సాధించి తెలంగాణ భారతదేశంలో మొదటి రాష్ట్రంగా నిలిచిందని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి రూ. 12 నుంచి 15 కోట్లు ఆదా అవుతుందన్నారు.
పేదప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడానికి వీలుగా రేషన్ పంపిణీ కోసం ఆధునిక చౌక ధరల దుకాణాల (జన్ పోషణ్ కేంద్ర) అమలు మరియు ఈ-పాస్ టెక్నాలజీని ఉపయోగించడం జరుగుతుందన్నారు.
వరి ధాన్యం సేకరణలో వాతావరణ అంచనా సాంకేతికతను (Weather Forecast Technology) దేశంలోనే తెలంగాణ తొలిసారిగా ప్రవేశపెట్టడం జరిగిందని, దీనివలన రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు.
ప్రభుత్వ బియ్యాన్ని (సిఎంఆర్) మిల్లర్ల నుంచి గడువులోగా సేకరిస్తున్నామని , గతంలో బియ్యాన్ని ఎగవేసిన సిఎంఆర్ డిఫాల్టర్లు మరియు బియ్యం అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవడం వలన రూ. 409 కోట్ల విలువైన బియ్యం రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. పిడిఎస్ బియ్యం జప్తు కేసులు 9 రెట్లు పెరిగాయని అన్నారు. నాణ్యమైన తెలంగాణ బియ్యం ఎగుమతి కోసం ఫిలిప్పీన్స్ తో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా బియ్యం ఎగుమతుల్లో తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేయడం జరిగిందన్నారు.
ప్రతినెలా తెలంగాణ ప్రభుత్వం 17వేల రేషన్ షాపుల ద్వారా 89. 52 లక్షల కుటుంబాలకు 1లక్షా 81 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తుందని ఈ బియ్యం నాణ్యత సరిగా లేకపోవడం వల్ల పేదలు బియ్యం తీసుకోవడానికి ఇష్టపడేవారు కాదని ఏడాది కాలంగా బియ్యం నాణ్యతను పూర్తి స్థాయిలో మెరుగపరచడం జరిగిందని క్షేత్రస్థాయిలో సిబ్బంది రాజీ పడకుండా నాణ్యమైన బియ్యాన్ని మిల్లర్లనుంచి తీసుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగింది.
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే నెల నుంచి రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యాన్ని సరఫరా చేయబోతున్నామని ప్రకటించారు.
కఠినమైన నాణ్యత నియంత్రణ చర్యలు, సాంకేతిక పర్యవేక్షణ మరియు రైతు-ఆధారిత చర్యలతో సహా ఆయన అమలు చేసిన సాహసోపేతమైన విధాన పరమైన మార్పులు పౌర సరఫరాల రంగంలో దేశ వ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. ఏప్రిల్ 2025 నుండి ప్రజా పంపిణీ వ్యవస్థలో బలవర్ధకమైన సన్న బియ్యం (ఫోర్టిఫైడ్) ప్రవేశపెట్టడం వంటి రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అమలు చేయడం ద్వారా ఆహార నాణ్యతను పెంపొందించడము విషయములో మరియు రైతుల శ్రేయస్సు పట్ల ఆయన నిబద్ధతను మరింత నొక్కి చెబుతాయి.




## ఎండిన పంట పొలాలను సందర్శించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 24**
బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలని సందర్శించినా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి వీరు మాట్లాడుతూ, ఎండిపోయిన పంట పొలాలకు 30,000 రూపాయలు తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో ఎమ్మటే అమలు చేయాలని, అలాగే ధర్మారెడ్డి ఫిలాయి పెల్లి కాలువలకి నిధులు కేటాయించి తక్షణమే, మరమ్మత్తులు చేసి రైతులకు నిరంతరం నీరు అందించాలని, బిజెపి తరఫున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయబడతామని రైతులకు న్యాయం జరిగే, వరకూ రైతు పక్షాన ఉంటూ రైతుల కోసం ఉద్యమిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి .కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య. స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ , నార్కట్పల్లి



మండల అధ్యక్షులు కొరివి శంకర్ , చిట్యాల మాజీ పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను, బట్టి రమేష్, మల్లికార్జున చారి, గోపగోని అశోక్, గంజి శ్రీనివాస్, రేపాక లింగస్వామి, జాల చంద్రయ్య, బెల్లీ కేశయ్య, బెజ్జంకి శివకుమార్, నోముల శ్రీనివాస్, భాషాకారుల నరేందర్ రెడ్డి, సింగు శంకర్ రెడ్డి, బోయపల్లి ప్రవీణ్, వీరమల్ల వీరేష్, గురజాల నవీన్, రెడ్డి, మచ్చ మహేష్, కంచి రమేష్, బెల్లి ముత్యాలు, ఐలాపురం అశోక్, శ్యామల గణేష్, మచ్చ సింహాద్రి, మోరే రాజయ్య, ఆకిటి యాదయ్య, ఆకిటి వేణు, బాత్క జానీ, ఎర్ర కిరణ్, తిరుపాల మల్లేష్, డాకోజి నాగరాజు, నల్లబోతు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## ధరలపై నియంత్రణ ఏదీ !

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. చౌకబియ్యం మాత్రం 45 ఏళ్ల తరవాత కూడా రూపాయికే లభిస్తున్నాయి.

అందుకే తెల్ల రేషన్ కార్డుల కోసం జనం ఎగబడుతున్నారు. తమకు కార్డు రాలేదంటే తమకు రాలేదని దరఖాస్తులు చేస్తున్నారు. దీనికితోడు సన్నబియ్యం ఉగాది నుంచి సరఫరా చేస్తామని ప్రకటించారు. ఇంకేముందు అమ్ముకునే వారికి మరింత ఆదాయం దక్కగలదు. ఇప్పటికే రేషన్ బియ్యం మాఫియా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నా ...ఎక్కడా దాడులు జరడం లేదు. ఇకపోతే నిత్యావసర ధరల్లో క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 50 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదన్న జ్ఞానాన్ని పొందడం లేదు. వారిచ్చే డబ్బులకు లొంగడంతో పాలన కూడా తమ ఇష్టానుసారంగా చేసుకుంటున్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించడం లేదు. చట్టసభల్లో అవి చర్చకు రావడం లేదు. అన్ని పార్టీలు వ్యూహాత్మకంగా తమ ఎజెండా అంశాలపైనే చర్చిస్తున్నాయి. పార్లమెంట్ కావచ్చు, రాష్ట్రాల అసెంబ్లీలు కావచ్చు జరుగుతున్న తంతు ఇదే. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు తమ దగ్గరికి వ్చేనేతలను అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. అచ్ఛేదిన్ మాటలకే పరిమతం అయ్యింది. ధరలు తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి.

## తిరుమలలో నేడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టిటిడి



తిరుమల,మార్చి24( వెలుతురు): తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. పర్వదినాలు, ఉత్సవలకు ముందు వచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోది. ఈ క్రమంలో ఉగాదికి ముందు మంగళవారం నాడు ఆలయశుద్ద ఇచేపడతారు. సుగంధ ద్రవ్యాలతో స్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తారు. స్వామివారి ఆలయంలో ఈ నెల 30న ఉగాది అస్థానాన్ని నిర్వహిస్తారు. దీనిని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించబోతున్నారు. మంగళవారంఉదయం 6 నుంచి11 గంటల వరకు ఆనంద నిలయం, బంగారు వాకిలి, ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి, సుగంధ ద్రవ్యాలు తదితరాలను నీటితో శుద్ధి చేస్తారు. శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఇందులో ఆలయ అధికారులు, పూజారులు పాల్గొంటారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 25న మంగళవారం వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది. 24న ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తెలియచేసింది. ఆలయశుద్ధి తరవాతనే భక్తుకు దర్శనం కల్పిస్తారు. ఈ మేరకు టిటిడి వెల్లడించింది.

# ఎలక్ట్రిక్ వాహనాలకు భారీగా ప్రోత్సాహకాలు

- విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటుపై దృష్టి




న్యూఢిల్లీ,మార్చి24( వెలుతురు): ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్టిక్ర్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలను గణనీయంగా తగ్గిస్తున్నాయి. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగ గనుంది. కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్టిక్ర్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హేవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్టిక్ర్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.

# ఆధార్ అడ్రస్ మారితే అన్నింట్లోనూ మార్పు

- డిజిలాకర్‌లో మార్పులపై కేంద్రం ఆలోచన




న్యూఢిల్లీ,మార్చి24( వెలుతురు): ఆధార్‌లో చిరునామాను మారిస్తే అన్ని పత్రాల్లోనూ ఆటోమేటిక్‌గా మారిపోయే వెసులుబాటును కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. ఇందుకు అనుగుణంగా డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇది అందుబాటులోకి వస్తే ఒక్క ఆధార్‌లో మార్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. మారిన చిరునామాను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తే సరిపోతుంది. దీంతో పాన్‌కార్డు, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని పత్రాల్లోనూ చిరునామా దానంతట అదే మారేలా డిజిలాకర్‌ను సులభతరం చేసేందుకు యుఐడిఎఐ యత్నిస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల సహకారంతో దీన్ని సాకారం చేయనుంది. ఆధార్ కార్డులో చిరునామా మారితే డిజిలాకర్‌లో స్టోర్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లోనూ చిరునామా మారేలా ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతో చర్చలు ఆరంభించింది. ఆదాయ పన్ను శాఖ సహకారంతో పాన్ కార్డులోనూ ఇలాంటి మార్పులకు వీలు కల్పించటంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆధార్‌కార్డులో చిరునామా మారితే మిగతా పత్రాల్లో వివరాలను విడివిడిగా అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు- డ్రైవింగ్ లైసెన్స్‌లో చిరునామాను మార్చుకోవాలంటే కేంద్రీకృత పోర్టల్‌లో విడిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపి, రవాణా శాఖ కార్యాలయ అధికారులకు సమర్పించాల్సి వుంటుంది. అయితే ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఇటువంటి ఇబ్బందులు వుండవని యుఐడిఎఐ వెల్లడిస్తోంది. దీంతో అన్ని పత్రాల్లోనూ మార్చేందుకు వేర్వేరు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

# కత్తులు నూరుతున్న పార్టీలు

- పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ

హైదరాబాద్,మార్చి24( వెలుతురు): తెలంగాణలో టీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూను కుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు. బిఆర్‌ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు. గతంలో పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరుపై ప్రజల్లో చర్చ చేస్తున్నారు. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం పోయిందని, అసలు రంగు బయటపడుతోందని బిఆర్‌ఎస్, బిజెపలు విమర్శకు పదను పెడుతున్నాయి. ఆరు గ్యారెంటీలు మాయమయ్యాయని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఎదురుదాడి చేస్తున్నాయి. ఏదైనా చేయగలదన్న నమ్మకం ఇప్పుడు కెసిఆర్‌పై బలపడిందని బిఆర్‌ఎస్ చెబుతోంది. మరోవైపు పాలనా వైఫల్యాలను కూడా ఎండగడుతున్నది. మరోవైపు రానున్న రోజుల్లో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి గడ్డుపరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెటిఆర్ విమర్శలకు దిగుతున్నారు. డీలిమిటేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. స్థానిక ఎన్నికల్లో గెలవడం ఈ మూడు పార్టీలకు అవసరం. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీజేపీ నేతలు సైతం తమ సర్వే ఫలితాల్లో పార్టీ ఏ చోట బలహీనంగా ఉంది.. ప్రజలు దృష్టిని ఆకర్షించేందుకు వేయాల్సిన



ఎత్తుగడలేంటని కసరత్తు మొదలెట్టారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయంగా నిలిచింది. సిఎంగా బాధ్యతలు చేపట్టాక అందరినీ కలుపుకోని వెళ్తున్న రేవంత్ రెడ్డికి అంతర్గత సమస్యలు చికాకు పెడుతున్నాయి. కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం సడలుతోంది. అందుకు స్థానిక ఎన్నికల కోసం బిసి రిజర్వేషన్లు, కులగణన, వంటి అంశాలను అన్ని పార్టీలు బలంగా చటుతున్నాయి. ఎన్నికల నాటికి సిద్ధమయ్యేందుకు అన్ని పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి.

## ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- వడగళ్ల వానలతో స్వల్ప ఊరట



ఆదిలాబాద్,మార్చి23( వెలుతురు): ఎండల తీవ్రత పెరుగుతుండటంతో... ఉత్తర తెలంగాణ ప్రాంత వాసులు ఎండలకు భయపడుతున్నారు. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇటీవల పలు ప్రాంతాల్లో వడగళ్ల వానలతో కొంత ఉపశమనం దక్కింది. వడగమరోవైపు ఎండలు మండుతుండడంతో భూగర్భ జలాలు ఆవిరవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గతేడాది సమృద్ధిగా వర్షాలు కురవడం, కాళేశ్వరం జలాలతో మిడ్ మానేరు ప్రాజెక్ట్, అనంతగిరి ప్రాజెక్ట్‌లోకి నీటిని ఎత్తిపోయడం వంటివాటితో జలకళను సంతరించుకున్నాయి. వీటితోపాటు చెరువుల్లోకి నీరు చేరింది. ఎటుచూసినా నీటి సవ్వడితో రైతులు సంబరపడ్డారు. ఈసారి ఏప్రిల్, మేలో తీవ్రం కావాల్సిన ఎండల ప్రతాపం మార్చి ప్రారంభంలోనే మొదలు కావడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. మరోవైపు కరీంనగర్ జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్, అన్నపూర్ణ ప్రాజెక్ట్‌లో కూడా నీటి మట్టం తగ్గింది. చెరువులు, కుంటల్లోనూ నీటి మట్టాలు తగ్గడంతో పాటు జిల్లాలో కొన్ని చోట్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో కొన్ని చోట్ల రైతులు పంటలు రక్షించుకోవడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తున్నారు.. ఎండల తీవ్రత పెరగకముందే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తూ పొలాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మొక్కజొన్న, వరి ఇతర పంటలకు నీరు అందక, ఎండ తీవ్రతకు పంటలు వాడిపోతున్నాయి. ఎండలు ముదిరితే పంటల పరిస్థితి ఎలా ఉంటుందోననే రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నీటి అవసరం పెరుగుతున్న క్రమంలో భూగర్భ జలాలు తగ్గడం అందోళన కలిగిస్తోంది.

## డ్రెయిన్ల ఆధునీకరణ పనులు చేపట్టాలి

- ఎండాకాలంలోనే పూర్తి చేయాలన్న రైతులు

ఏలూరు,మార్చి24( వెలుతురు): డ్రెయిన్ల ఆధునీకరణలో ఏ ప్రబుత్వం కూడా గట్టి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వీటిలో తూడు పెరగడం వల్ల నీటి సరఫరా ఆగిపోతోందని అన్నారు. ఆచంట నియోజకవర్గంలోని ఆచంట, పోడూరు, పెనుగొండ మండలాల పరిధిలో నక్కల డ్రెయిన్ విస్తరించి ఉండడంతో వర్షాకాలం వచ్చిందంటే రైతులకు కంటిమీద కునుకు ఉండడం లేదు. డ్రెయిన్ ఆధునికీకరించిన అనతికాలంలోనే ఆక్రమణలు, పూడుకతో పరిస్థితి మరలా మొదటికి వచ్చింది. ఈ నేపథ్యంలో కొద్దిపాటి వర్షం వచ్చిందంటే సమీపంలోని పంట పొలాలు ముంపుబారిన పడడం ఆనవాయితీగా మారింది. ఈ ఒక్క డ్రెయిన్ పరిధిలో మూడు మండలాల్లో సుమారు 25 వేల ఎకరాల పంట భూములు ముంపుబారిన పడే ప్రమాదం ఉంది. కొఠాలపర్రు, తాడేరు, వల్లూరు డ్రెయిన్ పరిధిలో మరో 10 వేల ఎకరాలకు ప్రమాదం పొంచి ఉంది. అనేక గ్రామాల్లో డ్రెయిన్‌లో పలుచోట్ల గుర్రపుడెక్క విపరీతంగా పెరిగిపోయింది. పెనుమంచిలి, ఆచంట, వల్లూరు వంతెన వద్ద ఇదే రీతిలో ఎగువ నుంచి వచ్చిన చెత్తా చెదారం భారీగా రాడడంతో నీరు కిందకు వెళ్లే మార్గం లేక పంట పొలాలను ముంచెత్తుతోంది. ప్రస్తుతం ఇదే పరిస్థితి తలెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే రెండు నెలల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉండడంతో రైతుల్లో ఆందోళన మరింత పెరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయిన్‌లో గుర్రపుడెక్క తొలగించాలని మండల రైతులు కోరుతున్నారు. నీరు లేకుండా నారుమడులు ఏ విధంగా వేయాలంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆచంట, వేమవరం, వల్లూరు, పెనుమంచిలి పరిసరాల శివారు భూములకు పంట కాలువ గుర్రపుడెక్కతో పూడుకుపోవడంతో నీరు ఆలస్యంగా అందింది.

# శాసన సభ స్పీకర్ కు వినతి పత్రం సమర్పించిన బీజేపీ ఎమ్మెల్యేలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ , మార్చి 24:** బీసీ రిజర్వేషన్ బిల్లు – L.A. బిల్లు నం.3 ఆఫ్ 2025లో కొన్ని అభ్యంతరాలను లేవనెత్తారు, మార్చి 17, 2025న ప్రచురించబడింది-రిజిస్ట్రీ. తెలంగాణ రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో స్కాట్ల రిజర్వేషన్ మరియు రాష్ట్రంలోని సర్వీసులలో నియామకాలు లేదా పోస్టులను తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల పౌరులకు మరియు షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తులకు మరియు దానికి సంబంధించిన లేదా సంబంధిత విషయాలకు అందించడానికి ఒక బిల్లును తెలంగాణ శాసనసభలో ఆమోదించారు మరియు 17-03-2025న తెలంగాణ గెజిట్‌లో ప్రచురించారు. ఈ నోటిఫికేషన్‌లో కొన్ని తీవ్రమైన లోపాలు మరియు అక్రమాలు ఉన్నాయి, ఇవి అహేతుకమైనవి మరియు సహజ న్యాయం యొక్క సూత్రానికి విరుద్ధమైనవి అని బీజేపీ పార్టీ ఎమ్మెల్యేలు సోమవారం నాడు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు, ఈ వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాజా సింగ్, పాయల్ శంకర్. పాల్వాయి హరీష్ కుమార్, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, రాకేష్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి తదితరులు ఉన్నారు, అవసరమైన దిద్దుబాటు కోసం మీ కార్యాలయం ఈ క్రింది అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవచ్చు. అంటూ వారు పేర్కొన్నారు, స్పీకర్ కు ఓఎస్డి అందింది.. 2025 నాటి L.A బిల్లు నం.3, పేజీ నం.9, పేరా 2, 3వ లైన్ లో రాజ్యాంగ సారాంశం మరియు నిబంధనలకు విరుద్ధంగా ఒక నిర్దిష్ట మతం "ముస్లింలు" గురించి ప్రస్తావించబడింది. తెలంగాణ రాష్ట్రంలోని మతపరమైన మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలు, విద్య మరియు ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్లు కల్పించడం కోసం వెనుకబడిన తరగతులు అంటే బిసి 'ఈ ' వర్గంలో చేర్చబడ్డారు. ఇది రాజ్యాంగ వాగ్దానాల ఉల్లంఘన కూడా అంటూ తెలిపారు, కాబట్టి, భారతీయ జనతా శాసనసభ పార్టీ తరపున, మేము లేవనెత్తిన విషయాన్ని దయచేసి గమనించాలని మరియు ఈ విషయంలో దిద్దుబాటు కోసం సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇవ్వమని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నామంటూ వారు తెలిపారు

## దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేస్తా



● **దాతృత్వము చాటుకున్న జేపల్లి మాజీ వార్డు మెంబర్ వెలిజాల వెంకటేష్**

**వెలుతురు, చారకొండ, మార్చి 24 :** మండలంలోని జేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నెమలిగుట్ట తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఆంజనేయస్వామి దేవాలయ ని ర్మాణానికి జేపల్లి మాజీ వార్డు స భ్యులు వేలిజాల వెంకటేష్ తమ వంతు దాతృత్వము చాటుకున్నా రు. సోమవారం తాండకు చెందిన ఆలయ కమిటీ సభ్యులు హైదరాబాదులోని ఆయనన్ను మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ మేరకు శ్రీఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణంలో బాగంగా తన వంతుగా ఆలయ ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణం పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారని కమిటీ సభ్యులు చెప్పారు. ఈ సందర్భంగా వెంకటేష్ ను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపా రు. వారికి, వారి కుటుంబానికి ఆం జనేయ స్వామి ఆశీస్సులు ఎల్ల వే ళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీఆంజనేయస్వామి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించండి

● **కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 24:** హయత్ నగర్ డివిజన్ లోని పలు కాలనీల్లో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం మరియు మంచి నీటి పైప్ లైన్ సదుపాయం లేకపోవడం తో పలు కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు, సోమ వారం నాడు హయత్ నగర్ జలమండలి కార్యాలయంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ను కలిసి భూగర్భ డ్రైనేజ్ మరియు మంచినీటి పైప్ లైన్ నిర్మాణం కోసం వినతి పత్రం ను అందించారు, హయత్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని సమస్యలకు పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు, అనంతరం జీవన్ రెడ్డి పలు కాలనీలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

● **మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నృపాల్ నాయక్**



**వెలుతురు, కల్వకుర్తి మార్చి 24 :** నిరుద్యోగ యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక పురోగతి సా ధించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న రాజీవ్ యు వ వికాసం పథకాన్ని యువత సద్వి నియోగం చేసుకోవాలని మాజీ ఎం పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు నృపాల్ నాయక్ అన్నా రు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల యువతకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందించడం ద్వా రా సాధికారిక కల్పించడానికి ఈ పథకం ప్రారంభించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సబ్సిడీతో పాటు మూడు లక్షల వరకు రుణా లను అందించడం జరుగుతుందని చెప్పారు. కులం, ఆదాయం, ఆధా ర్, రేషన్ కార్డు, ఫోటో జిరాక్స్ కాపీ ల జతచేస్తూ ఆన్ లైన్ లో దరఖా స్తు చేసుకోవాలని తెలిపారు. కాంగ్రె స్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కున్న, ఈ పథకానికి ఎస్సీ, ఎస్టీ, బీ సీ, మైనారిటీ, యువత అర్హులైన వారందరూ వచ్చేనెల ఏప్రిల్ 5వ తారీకు వరకు ఆన్లైన్ ద్వారా దర ఖాస్తు చేసుకోవాలని ఆయన కోరా రు.

## ఆలయ నిర్మాణానికి రూ.1.10 లక్షల విరాళం ఆందజేత



**వెలుతురు,చారకొండ మార్చి24 :** మండలం, జేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నెమలిగుట్టతండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఆంజనే యస్వామి దేవాలయ నిర్మాణానికి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్క ర్ రావు రూ.1,10,116లు అందజేశారు. తండాకు చెందిన నాయకు లు హైదరాబాద్ లోని ఆయన నివా సంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆలయ నిర్మాణానికి సహకరించా లని కోరారు. ఇంతటితో నా సహా యం ఆగిపోదు, ఆలయ అభివృద్ధి కోసం ఇంకా నా వంతు సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనన్ను సన్మానిం చారు. అదేవిధంగా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటి బుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హనుమాన్ మందిర నిర్మాణం కోసం 200ల సిమెంట్ బస్తాలు అందజేస్తానని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న్ను శాలువాతో సత్కరించి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన బిజెపి నాయకులు



**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 24:** సోమవారం రోజున నాదర్గుల్ గ్రామం శక్తి కేంద్ర ఇంచార్జ్, బిజెపి సీనియర్ నాయకుడు నిమ్మల రవికాంత్ గౌడ్ గారి ఆధ్వర్యంలో, బిజెపి రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారిని పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భూపాల్ గౌడ్ మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లాలో బిజెపి బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలి అని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడేలా, బిజెపి విజయాన్ని తప్పకుండా సాకారం చేయాలని పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. "తెలంగాణలో ప్రజలు కుటుంబ పాలనకు విసుగుచెంది, బిజెపి వైపు చూస్తున్నారు. ఈ సంకల్పాన్ని విజయంగా మలచడం మన బాధ్యత" అని భూపాల్ గౌడ్ స్పష్టం చేశారు. ఆయన నాయకత్వంలో గ్రామ స్థాయిలో బిజెపిని మరింత బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పెత్తుల పుల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు మర్రి అంజిరెడ్డి, గూడూరు చంద్రశేఖర్ రెడ్డి, అందెల ఐలయ్య యాదవ్, తోట అరవింద్ రెడ్డి, యాతం వెంకటేష్ యాదవ్, మంత్రి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మంత్రి కృష్ణ, వంక ప్రభాకర్, సతీష్ నంద, పవన్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముస్లింలు లేని 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో మార్చి24:** రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో ముస్లీం వర్గాలు లేని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే, శాసన సభ ఉప ప్రతిపక్ష నాయకుడు పాయల్ శంకర్ డిమాండ్ చేశారు, తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్రం అనుమతివ్వాలని కోరుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టింది, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం. బీసీ రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ముస్లింలు లేని రిజర్వేషన్లు అమలు చేయాలి అంటూ బీజేపీ ఏమ్మెల్యేలు డిమాండ్ చేశారు, అయితే బీసీ బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ తరపున ఆ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ మాట్లాడుతూ అనేక అంశాలను ప్రస్తావించారు. ఈ బిల్లులో 42 శాతం రిజర్వేషన్లు హిందూలకే పరిమితం కావాల్సి ఉంటుందని చెప్పారు, ముస్లింలు లేని రిజర్వేషన్లు అమలు చేయాలి అంటూ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు, కాంగ్రెస్ పార్టీ ముందు నుంచి రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్న కులగణనపై విమర్శలు చేస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం స్థానికంగా ముస్లీంలు లేని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు, కాగా ఏమ్మెల్యే పాయల్ శంకర్ మాత్రం తాను ప్రస్తావించిన మాటలను వక్రీకరించారని ఆరోపించారు, అలాగే పార్టీలో సెగలు పుట్టిస్తున్నాయని వార్తలు వస్తున్నాయని అవన్నీ పుకార్లే అంటూ ఆయన వ్యాఖ్యానించారు, తాను పార్టీ లైన్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీలో మాట్లాడలేదని పాయల్ శంకర్ తెలిపారు. ముఖ్యంగా జడ్పీటీసీలు, ఎంపీటీసీలే కాదు శాసనసభలో కూడా బీసీ రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేశారు పాయల్ శంకర్. ఈ కామెంట్స్ బీజేపీలో ఎమ్మెల్యేలు బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ వ్యతిరేకిస్తుందని కాంగ్రెస్ అనుకుంది. కాంగ్రెస్ అలా అనుకోవడానికి కారణం ముస్లింలను బీసీల్లో కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడమే. బీసీలతో కలిపి ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని బీజేపీ ముందు నుంచి వ్యతిరేకిస్తుంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ ఇదే అంశాన్ని అమిత్ షా పదే పదే ప్రస్తావించారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగించి ఆ రిజర్వేషన్లను బీసీలకు ఇస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యేలు బీసీ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడిన మాటలను బీజేపీ ఎంపీలు వ్యతిరేకిస్తున్నారంటూ వచ్చిన వార్తలను ఖండించారు, తాము పార్టీ లైన్‌లో ఉన్నవారం కానీ ముస్లింలతో కలిపి బీసీ రిజర్వేషన్లు ఉన్న బిల్లును వ్యతిరేకిస్తామనీ అలాంటి బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు ప్రకటిస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు, బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వేదికగా మాట్లాడిన ప్రతి మాట జాతీయ నాయకత్వాన్ని కట్టు బాడీ గా ఉందంటున్నారు, బిల్లులో ముస్లింలు కాకుండా 42 శాతం రిజర్వేషన్లు కల్పించవాల్సిన అవసరం ఉందని బీజేపీ జాతీయ నాయకత్వం భావించడంతో తాము మాత్రం ముస్లింలు లేని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయండి అంటూ బీజేపీ ఎమ్మెల్యేలు 9వ షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లు చేర్చేందుకు కేంద్రం దగ్గరకు సీఎం రేవంత్ రెడ్డి డెలిగేషన్ తీసుకెళ్తే బీజేపీ నేతలు వెళ్ళాలా లేదా అన్న దానిపై చర్చ నడుస్తోంది. బీజేపీలో ఉన్న కేంద్ర మంత్రులు, ఎంపీలు ముస్లింలతో కూడిన రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు మాత్రం తాము ముస్లింలు లేని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయండి అంటూ డిమాండ్ చేస్తున్నారు, ముందు నుంచి రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్న కులగణనపై విమర్శలు చేస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వం దీంతో బీసీ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపేవిధంగా చేసిన రాష్ట్రంలో 42 శాతం ముస్లింలు లేని రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు.

## మూసీ పునరాభివృద్ధికి బీజేపీ నిధులు తీసుకువస్తుందా

● **బిజెఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్**



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 24:** మూసీ పునరాభివృద్ధికి మీరు (బీజేపీ)నిధులు కేటాయిస్తారా లేదా ..? మీరు మేనిఫెస్టో లో పెట్టిన విధంగా నిధులు ఎందుకు కేటాయించడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు, ముఖ్యమంత్రి ఈసా మూసి ఎక్కడైతే ప్రారంభమైందో అక్కడ బాపు ఘాట్ దగ్గర గాంధీ స్మృతి వనం కట్టి దేశంలోనే బాపు ఘాట్ అభివృద్ధి చేసుకోవాలని సిఎం ఆలోచన చేస్తున్నారనీ అన్నారు,అలా చేయడం వల్ల అక్కడ అభివృద్ధి చేసుకోవచ్చు ఒక నగరంలో రెండు ప్రాంతాలను కలుపుతూ నదులు పోయే ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతుంది. అంతర్జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది,ఏదో దుర్బుద్ధి ఉందని ప్రభుత్వం ను బదనం చేస్తున్నారు,మీ మేనిఫెస్టో లో మూసి ప్రక్షాళన ఉంది దానికి నిధులు ఎందుకు కేటాయించలేదు,మూసి కి సంబంధించి నిధులు ఇస్తారా లేదా...? హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలనీ మంత్రి ప్రభాకర్ డిమాండ్ చేశారు,మీరు మేనిఫెస్టో లో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా..? మూసి అభివృద్ధి తెలంగాణ లో అంతర్భాగం కాదా అంటూ ప్రశ్నించారు,అనేక రాష్ట్రాల్లో కాలువల అభివృద్ధికి నిధులు ఇస్తున్నారు గాంధీ ని వ్యతిరేకించే మీరు గాంధీ స్మృతి వనం కి నిధులు ఇస్తారా లేదా...? తెలంగాణ ప్రజలకు చెప్పాలనీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు,హైదరాబాద్ కి సంబంధించి అంశాల్లో మీరు మేనిఫెస్టో లో పెట్టారు,గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకుపోతున్నమ్..మూసి నిర్వాసితులను బలవంతంగా ఎక్కడ తొలగించడం లేదు వాటిని పునరావాసం కల్పిస్తూ అన్ని రకాల సహకారం ఇస్తున్నాం.హైదారాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తామని మేనిఫెస్టో లో చెప్పారు మరి నిధులు ఎందుకు కేటాయించడం లేదన్నారు, ఏం లేకుండానే ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేస్తున్నారనీ మంత్రి ప్రభాకర్ ఆరోపించారు,

### ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామన్నపేట, వెలుతురు న్యూస్ మార్చి 24** మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2008, 2009 సంవత్సరంలో, పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం సాయంత్రం ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికి ఒకరు ఆనందం వ్యక్తం చేసుకున్నారు .అనంతరం అప్పుడు చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు అన్నమ్మ, ఫాతిమా, గీత, అండాలు, పద్మజ, సృజన కుమారి, అరుణ శ్రీ, లను విద్యార్థులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బండ స్వాతి, రేఖ, శ్రీలత మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బచ్ పన్ స్కూల్ వార్షికోత్సవం





**వెలుతురు, హయత్ నగర్, మార్చి 24:** హయత్ నగర్ బచ్ పన్ స్కూల్ 9 వ వార్శికోత్సవం ను తుర్క యాంజల్ సామ శ్రీనివాస రెడ్డి కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో స్కూల్ అన్ని తరగతుల విద్యార్థులు పాల్గొని ఆట పాటలతో అలరించారు, విద్యార్థులు ఈ సందర్భంగా దేశ వెన్ను ముఖ రైతు వేషధారణలో రైతు యొక్క విలువలను కళ్ళకు కట్టినట్టుగా చూపించడం జరిగినది . దేశానికి వెన్నుముక రైతు అని విద్యార్థులు తమ ప్రదర్శన ద్వారా తెలియజేయడం జరిగింది, అదేవిధంగా విద్యార్థిని,విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్, ఆరోగ్యం, ఆత్మ రక్షణ కుంగ్ ఫ్ మార్షల్ ఆర్ట్స్ వంటి విద్యను కూడా బోధించడం జరుగుతుందని ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ కొమిరెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలిపారు, ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొమిరెల్లి సంధ్యా రాణి , కౌన్సిలర్ ఆవుల అనురాధ దేవి , శ్వేతా , కోచ్ శివ గౌడ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా బీసీలకు ఇవ్వాలి.

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 24:** తెలంగాణ రాష్ట్రంలో 60 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్ష పదవి ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిజెపి ప్రభుత్వం బీసీని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి కనీసం తెలంగాణ బిజెపి ఫ్లోర్ లీడర్ గా బీసీలకు ఇవ్వకుండా ఒక అగ్ర కులాల వారికి ఇచ్చి బీసీలను మోసం చేశారని అదే విధంగా ఎమ్మెల్యే ఎన్నికల ముందు బిసి బిడ్డ బండి సంజయ్ గారిని రాష్ట్ర అధ్యక్షునిగా ఉంటే అతనిని తొలగించి అతని స్థానంలో కిషన్ రెడ్డి గారిని పెట్టారని ఇలాంటి మోసం చేయకుండా ప్రస్తుతం పేసామాజిక న్యాయం పాటించి బిజెపి బీసీలకు రాష్ట్ర శాఖ అధ్యక్ష పదవి ఇవ్వాలని లింగంగౌడ్ జాతీయ నాయకత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

## ఎంఎంటీఎస్ రైలులో మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితున్ని ఖటినంగా శిక్షించాలి.

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 24:** సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్తున్న ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచార యత్ననీకి పాల్పడిన నిందితున్ని కటినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఆ దురదృష్ట ఘటన జరిగే క్రమంలో అదుండగుని నుంచి తప్పించుకునేందుకు అమె రైలు నుంచి కిందకి దూకడంతో అమె తీవ్రంగా గాయపడడం ఎంతో కలచివేసిందని,బాధిత యువతికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఇలాంటి ఘటనలు జరగకుండా మహిళల భద్రతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించాలని లింగంగౌడ్ పేర్కొన్నారు.

## నేడు బాలాపూర్ లో కాంగ్రెస్ పార్టీ సమావేశం

- జయ పాల్ రెడ్డి



**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, మార్చి 24:** తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ & సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మరియు జై బాపు ! జై భీమ్ ! జై సంవిధాన్ ! కార్యక్రమ రాష్ట్ర ఇంచార్జ్ చల్లా వంశీ చంద్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళ వారం నాడు వై ఏ ఆర్ ఫంక్షన్ హాల్, బాలా పూర్ జెంక్షన్,ఆర్ సి ఐ వద్ద జరుగుతుందని ఈ సమావేశంలో జిల్లా, మండల, డివిజన్, మున్సిపల్ మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సన్నహాక సమావేశం లో పాల్గొన్నాలని పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జయపాల్ రెడ్డి కోరారు, ఈ సమావేశానికి పిసిసి జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్ , సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, తెలంగాణ డైరీ ఫెడరేషన్ కోఆపరేటివ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెర్పి జైపాల్ హాజరు కానున్నారు.ఈ సమావేశానికి జిల్లా పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తప్పనిసరిగా హాజరుకాగలరనీ కొత్తపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు,

## మెంచు చక్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి



వెలుతురు న్యూస్ నూతనకల్ మార్చి 24

మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య గౌడ్ ఇటీవలే హత్యకు గురికాగా సోమవారం నూతనకల్లు PACS చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి మెంచు చక్రయ్య కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, మృతుని కుటుంబానికి మనోధైర్యం కల్పించి 20.వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నూతనకల్లు మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చక్రయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చక్రయ్య చేసిన కృషి వెలకట్టలేనిదని ఆయన కొనియాడారు. ఈనాటి కార్యక్రమంలో నూతనకల్ మండల ఉపాధ్యక్షులు తోనుకునూరి సైదులు నూతనకల్లు ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఉప్పుల పాపయ్య dcc కార్యదర్శులు కల్లెం కృష్ణారెడ్డి గుగులోతు కృష్ణనాయక్ ,జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న సేవాదళ్ మండల అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, మండల నాయకులు జటంగి గణేష్ యాదవ్, గునుగంటి వెంకన్న అనంతుల శ్రీను, మేడిపల్లి అశోక్, బద్దం ప్రశాంత్ ఉపేందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు SKజాంగిర్, ఫజ్జుల్లా ,పాల్వాయి పరశురాములు ,మట్టపల్లి లింగేష్, పాల్వాయి కార్తీక్, బత్తిని మురళి గ్రామకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం

- రామన్నపేట నుండి ఎన్నారం వరకు నూతన బీటీ రోడ్డును వేయాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య.
- రెండో రోజుకు చేరుకున్న సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర.





రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చ్ 24

గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. రామన్నపేట సమగ్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంపై ఆధ్వర్యంలో చేపట్టిన, ప్రజా చైతన్య పాదయాత్ర రెండో రోజుకు చేరుకుంది. ఇస్కిళ్ల, కక్కిరేణి, రంగమ్మగూడెం, ఎన్నారం, కుంకుడుపాముల, తుర్కపల్లి గ్రామాల్లో సిపిఎం పాదయాత్ర బృందం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కక్కిరేణి గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ గ్రామాల్లో అనేక ప్రజా సమస్యలు పేరుకుపోయాయని ప్రజా సమస్యల పట్ల పాలకుల నిర్లక్ష్యం దీనికి కారణం అన్నారు. ఇస్కిళ్ల, కక్కిరేణి మధ్య బిటి రోడ్డును పరిశీలించి గత 7 ఏండ్ల కింద వేసిన బిటి రోడ్డు మొత్తం ధ్వంసమై గుంతలమయంగా మారిందన్నారు. రోడ్డు సరిగ్గా లేక బస్సులు కనీసం ఆటోలు లేని పరిస్థితి నెలకొన్నది. దీని మూలంగా అనేక మంది పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. కక్కిరేణి గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నాస్తిరకంగా నిర్మించడంతో మెట్లు కూలిపోయి ప్రమాదంగా మారడంతో సిబ్బంది వాటర్ పెట్టడానికి బయపడుతున్నారు. అసీఫ్ నహర్ కాల్వపై 2017లో రెండు కోట్లతో నిర్మించిన వంతెన పూర్తి అయినా ప్రారంభం కాలేదు. మంచినీటి సమస్యపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు, గన్నేబోయిన విజయభాస్కర్,వేముల సైదులు,బోడిగే రజిత, గొరిగే సోములు, మేడి గణేష్,కొమ్ము అంజమ్మ, శానగొండ రాము,పాదయాత్ర సమన్వయకర్తలు వనం ఉపేందర్, కల్లూరి నగేష్, నీల అయిలయ్య, మెట్టు శ్రవణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్ ఈర్లపల్లి ముత్యాలు, పుట్టల ఉదయ్ కుమార్, పల్లె సత్యనారాయణ, జలపాల లక్ష్మణ్ ఇతరులు పాల్గొన్నారు.

## చైతన్య నగర్ కాలనీ -కేసముద్రం మున్సిపాలిటీ

- పందుల యాకయ్య దశదినకర్మకు హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్
- అనంతరం వారి కుటుంబానికి 75 కేజీల బియ్యం అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్



కేసముద్రం వెలుతురు మార్చి 24:

కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం చైతన్య నగర్ కాలనీకి చెందిన పందుల యాకయ్య అకాల మరణం చెందగా సోమవారం యాకయ్య దశదినకర్మకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి 75 కేజీల బియ్యాన్ని అందజేసి అన్ని విధాల మా యొక్క సహాయ సహకారాలు ఉంటాయని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.. ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్,కీర్తి సుధాకర్, కొమ్ము వెంకన్న,కొమ్ము రాహుల్,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్,బిర్రు సాంబయ్య,పందుల సారయ్య,పెండెల లక్ష్మణ్,సునీల్, పెండెల రవి,ప్రకాష్, నిఖిల్,కళ్యాణ్,దిలీప్, భరత్,శశి, మధు, సంతోష్,సారయ్య, ఏసుమని,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు



వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 24 :

శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో, అలివేలు మంగ పద్మావతి దేవి వారల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రోజున ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేక మరియు సహస్రనామ పుష్పార్చన కార్యక్రమం ధ్వజారోహణం, హోమం కార్యక్రమం , అన్నసంతార్పురం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగిల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, సభ్యులు ఎలక రాజు నాగరాజు, చింతల ప్రభాకర్ రెడ్డి, కానుగు శేఖర్ ముదిరాజ్, బత్తుల శ్రీశైలం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్ గుప్త, ఉప్మాగుల శ్రీనివాస్, ఆరుట్ల లింగస్వామి, నకరికంటి శ్రీశైలం, ఉదరి యాదయ్య. నల్ల గణేష్, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఊదరి మారయ్య, గట్టు పవన్, చెవ్వగొని మహేష్ గౌడ్, బాల్యంవెంకటాచలపతి, చిక్క నరసింహ, గ్రామ ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలం నీటి కొరత తెలుసుకొని తన సొంత నిధులతో బోరు వేయించిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్





వెలుతురు చౌటుప్పల్ మార్చి 24 :

మున్సిపాలిటీలోని వేసవికాలంలోని నీటి కొరత తెలుసుకొని బత్తుల విప్లవ కుమార్ గౌడ్ చౌటుప్పల్ పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని తన సొంత నిధులతో తన భూమిలో బోరు వేయించి పట్టణ ప్రజల అవసరాల కొరకై బోరును మున్సిపాలిటీ కమిషనర్ గారికి అప్పజెప్పడం జరిగింది.కమిషనర్ గారు మాట్లాడుతూ పట్టణ ప్రజల అవసరాలు తెలుసుకుని ఇంత చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహారెడ్డి, డిఈఈ రాములు, మాజీ ఉప సర్పంచ్ అన్నమోని గోవింద రాజు, సంతోష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాల గ్రామంలో మెంచు చక్రయ్య గౌడ్ హత్య కేసులో 13 మంది నిందితుల అరెస్ట్

- జిల్లా పోలీసు కార్యలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశం లో నింధితుల అరెస్ట్ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహా

వెలుతురు న్యూస్ నూతనకల్ మార్చి 24




ఈనెల 17 వ తేదీన నూతనకల్ పోలీస్ స్టేషన్ పరిధి మిర్యాల గ్రామంలో జరిగిన మెంచు చక్రయ్య గౌడ్ హత్యకు సంభందించి 13 మంధిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని జిల్లా ఎస్పీ నరసింహ చెప్పారు. సూర్యాపేట డి.ఎస్.పి రవి, తుంగతుర్తి సర్కిల్ సిఐ శ్రీను, నూతనకల్ ఎస్సై మహేందరనాథ్ లతో కలిసి జిల్లా పోలీసు కార్యలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీన నుతనకల్ మండలం మిర్యాల గ్రామంలో సాయంత్రం సమయంలో సుమారు 4:30 నుండి 5 గంటల సమయంలో గ్రామ పెద్ద గా ఉన్న మెంచు చక్రయ్య గౌడ్ ను అదే గ్రామానికి చెందిన దుండగులు కర్రలు, మారణ ఆయుధాలతో దాడి చేసి అత్యంత పాశవికంగా హత్యచేయడం జరిగినదన్నారు. దీనిపై నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు హత్యకేసు నమోదు చేశాం అని, దీనికి సంభందించి సూర్యాపేట జిల్లా పోలీసులు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు చాలా సీరియస్ గా తీసుకోవడం జరిగినదని వివరించారు. దీనిలో భాగంగా నేరానికి పాల్పడిన వారిని పట్టుకోవడం కోసం ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేయడం జరిగినదని చెప్పారు. మార్చి 24న ఉదయం తుంగతుర్తి పరిధిలో వాహనాలు తనికి చేస్తుండగా మెంచు చక్రయ్య హత్యలో పాల్గొన్న వ్యక్తి ని, హత్యకు కుట్ర పన్నిన సొంత కుటుంభ సభ్యులైన అల్లుడు %ాూ%1 కనకటి వెంకన్న ఏ వెంకటేశ్వర్లు, వెంకన్న భార్య %ాూ%-20 సునీత తో కలిపి మొత్తం 13 మందిని ఆధుపులోకి తీసుకోవడం జరిగినదన్నారు. వీరిని విచారించగా హత్యకు ఎలా పథకం పన్నారు, ఎలా హత్య చేశారు అనేది స్వచ్ఛందంగా ఒప్పుకున్నారని వెల్లడించారని, దీనిని కేసు దర్యాప్తు లో నమోదు చేయడం జరిగినదన్నారు. ప్రదానంగా ఈనెల 13 వ తేదీన గ్రామ బొడ్డురాయి మహోత్సవం సందర్భంగా అందరూ కలిసి చక్రయ్య హత్యకు పన్నాగం పన్నారని, గ్రామంలో అన్నీ కార్యకలాపాల్లో చక్రయ్య ఆదిపత్యం కొనసాగుతున్నదని, మనకు అడ్డువస్తున్నాడు అని అడ్డుతప్పించాలని నిర్ణయించుకున్నారన్నారు. మిర్యాల గ్రామానికి చెందిన చక్రయ్య గత 30, 40 సంవత్సరాలుగా గ్రామంలో గ్రామ పెద్దగా చలామణి అవుతూ గ్రామ సర్పంచి గా పని చేశాడని, తన మూడవ కూతురుని కూడా సర్పంచ్ చేసినారని, అల్లుడు కనకటి వెంకన్న ను పిఏసిఎస్ చైర్మెన్ చేశారని, ఒక కుటుంబ సభ్యులుగా కలిసి ఉంటూ, కనకటి వెంకన్న పిఏసిఎస్ చైర్మెన్ అయిన్నప్పటి నుండి వెంకన్న నూతనకల్ మండలంలో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాడన్నారు. గ్రామంలో మెంచు చక్రయ్య ఆదిపత్యం ఉండడం వెంకన్న వర్గీయులు సహించలేక పోయారని, వ్యతిరేకంగా ఒక గ్రూపు గా ఏర్పడ్డారని, ఇలా వారి మధ్య మనస్పర్ధలు కొనసాగుతున్నాయని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం 2023 సంవత్సరంలో మెంచు చక్రయ్య కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాడని, 2024 సం.లో కనకటి వెంకన్న కాంగ్రెస్ లోకి వచ్చారని, అయినప్పటికి చక్రయ్య ఆధిపత్యం కొంసాగిస్తున్న చక్రయ్యను అడ్డు తొలగించాలని నిర్ణయించుకున్నారని ఎస్పీ చెప్పారు. ఈ నెల 13 వతేదీన జరిగిన బొడ్రాయి ఉత్సవాలు దీనికి ఆజ్యం పోశాయని, గతంలో చూస్తే గతంలో A1 కనకటి వెంకన్న ఆధీనంలో ఉత్సవాలు జరిగేవని, చక్రయ్య ఈ సారి ఉత్సవాలను తన అధ్వర్యంలో జరపాలని బహిరంగంగా ప్రకటించిన విషయాన్ని తట్టుకోలేక చక్రయ్యను అడ్డుతొలగించాలని కనకటి వెంకన్న గ్రూప్ సభ్యులు అందరినీ పురమాయించి మీరు ప్రత్యక్షంగా పాల్గొనాలని, పరోక్షంగా సహకారం అందిస్తానని వెంకన్న తెలిపారని చెప్పారు. ఏ1, తన కుటుంబ సభ్యులు, తన అనుచరులతో తన మామ మృతుడు మెంచు చక్రయ్యను చంపడానికి తన ఇంటి వద్ద పథకం పన్ని తన పథకం లో భాగంగా మార్చి 17న తన అనుచరులైన 1) కనకటి శ్రవణ్ 2) కనకటి లింగయ్య 3) కనకటి ఉప్పలయ్య 4) కనకటి శ్రీకాంత్ 5) గంధసిరి వెంకటేష్ 6) పెద్దింటి మధు 7) పెద్దింటి గణేష్ లను పురమాయించి ప్రతిరోజూ తన వ్యవసాయ పొలానికి వెళ్ళి వస్తున్న చక్రయ్యను అడ్డగించి ఆయుధాలు, వెదురు కర్రలతో అతి కిరాతకంగా హత్య చేశారని, ఇది అంతా దూరంగా చెట్ల పొదల్లో ఉండి గమనిస్తున్న కనకటి వెంకన్న, చక్రయ్య చనిపోయాడు అని నిర్ధారించుకుని అక్కడి నుండి అందరూ పారిపోయారన్నారు. నేరం చేసేటప్పుడు మొబైల్ ఫోన్స్ వాడితే దొరికిపోతామని గ్రహించి ఫోన్ లు అన్నీ స్విచాఫ్ చేసి కొత్త ఫోన్ లు, కొత్త నంబర్ లు తీసుకుని నేరానికి పాల్పడ్డారని, తెలిసిన నంబర్లు పేపర్ మీదరాసుకున్నారని, నంబర్లు రాసిన పేపర్లను స్వాదినం చేసుకున్నాం అని ఎస్పీ తెలిపారు.మిర్యాల గ్రామంలో మంచి వాతావరణం నెలకొల్పడం కోసం పోలీసు ఉన్న అధికారులు, జిల్లా పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగినదని, ఈ కేసులో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారిని ఎవరిని వదిలిపెట్టకుండా అందరిపై కచ్చితమైన ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తుని పారదర్శకంగా చేస్తూ అందరికీ కఠినమైన శిక్షలు పడే లాగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని, ఈ మధ్యకాలంలో గమనించినట్లయితే చాలావరకు హత్య కేసుల్లో జీవిత ఖైదు, ఉరిశిక్షలు పడుతున్నాయని, దీనికి సంభందించి ప్రత్యక్ష నిందితులను కస్టడీ పిటిషన్ వేసి కస్టడీలోకి తీసుకుని దర్యాప్తు చేశామని, త్వరితగతిన ఫాస్ట్ ట్రాక్ లో శిక్ష పడేలా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుని త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు. ఈ కేసులో బాగా పని చేసి నేరస్తులను పట్టుకోవడం కృషి చేసిన అందరికీ రివార్డ్స్ అందించాం అన్నారు. ఇట్టి కేసు ఛేదించడము సమర్ధవంతంగా పని చేసిన సూర్యపేట డీఎస్పీ జి రవి, తుంగతుర్తి సీఐ డి. శ్రీను, నూతనకల్ ఎస్సై ఐ. మహేంద్రనాథ్, మద్దిరాల ఎస్ఐ ఎం. వీరయ్య, తుంగతుర్తి ఎస్సై ఆర్. క్రాంతి కుమార్, నూతనకల్ పోలీసు స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లులపై మంత్రి పొన్నం ను కలిసిన సర్పంచుల సంఘం



వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 24:

సోమవారం నాడుహైదరాబాదులోని బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 మినిస్టర్ క్వాటర్స్ లో రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని కలిసిన తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ , ఈ సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన పెండింగ్ బిల్లుల గురించి రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి వినతి పత్రం అందజేశారు,అనంతరం సుర్వీ యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే సర్పంచుల పెండింగ్ బిల్లుల మీద ప్రభుత్వం ఎస్ ఎఫ్ సి స్టేట్ ఫైనాన్స్ నుంచి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు,అలాగే స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం చేయాలని మంత్రి ప్రభాకర్ ను కోరారు,రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులతో అనేకమంది సర్పంచులు సూసైడ్ చేసుకున్నార నీ చాలా కుటుంబాలు చిన్నాభిన్నమై రోడ్డున పడ్డాయనీ యాదయ్య గౌడ్ మంత్రి దృష్టి కి తీసుకువెళ్లాడు , ఇప్పటికైనా ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి రావాల్సిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు మల్లయ్య, సహాయ కార్యదర్శి లు మేడబోయిన గణేష్ ,బొడ్డు నరసింహులు యాదవ్, రాష్ట్ర నాయకులు హేమలత అరవింద్ రెడ్డి, బస్వాపురం స్వప్న అంజయ్య గౌడ్, గంగాపురం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## ప్రజా అక్షరం ఆర్టికల్ ను ఆవిష్కరించిన తెలంగాణ హైకోర్టు జడ్జి

రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 24




ఎల్లంకి గ్రామంలో ఆదివారం రోజున కూరెళ్ళ గ్రంథాలయ దాతల సన్మాన సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హైకోర్టు జడ్జి కూనూరు లక్ష్మణ్ హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రంథాలయం దేవాలయం వంటిదని, గ్రంథాలయం జ్ఞానాన్ని అందిస్తుందని, గ్రంథాలు గమ్యానికి చేరుస్తాయని, గ్రామ గ్రామాన గ్రంథాలయాలు ఉండాలని ఆకాంక్షించారు. పురాణాల నుంచి గ్రంథాలు భారతదేశానికి భావితరాలకు బాటలు వేశాయని, అటువంటి గ్రంథాలయాలను అందరూ వినియోగించుకొని, అద్భుతమైన జ్ఞానాన్ని, పొందాలని సమాజంలో మంచి సంస్కరణల వైపు అడుగులేసి ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. కూరెళ్ళ గ్రంథాలయంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య ను ఘనంగా సత్కరించారు .కూరెళ్ల సేవలో తన జీవితమును ప్రజలకు అంకితం చేయడం అంటే ప్రజల కోసం పనిచేసే సేవా గుణం ఆయనకు సొంతమని కొనియాడారు. వృద్ధాప్యంలో కూడా ఒక యువకుని వలె దీక్షా పట్టుదలతో గ్రంథాలయం కోసం పనిచేస్తున్న తీరు అందరికీ ఆదర్శంగా ఉన్నదని, వారి బాటలోనడచుటకు అందరం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయం అని ఆర్టికల్ ప్రజా అక్షరంలో ప్రచురణ అయినందువలన ప్రజా అక్షరం యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజా అక్షరం పత్రిక ప్రజల కోసం అనేక వ్యాసాలు తీసుకొస్తున్నందుకు పత్రిక యాజమాన్యాన్ని ప్రశంసించారు. ప్రజా అక్షరంలో డాక్టర్ ఎన్ అశోక్ రాసిన ఆర్టికల్ ను ఆవిష్కరించారు. ఆవిష్కరించిన తర్వాత పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు అందించి ఘనంగా సన్మానించారు. ఆ ఆర్టికల్ (వ్యాసం) గ్రంథాలయ జ్ఞానమే గమ్యానికి బాటలు విఠలాచార్యను విశ్వం వైపు నడిపిన గ్రంథాలయం అనే ఒక మంచి ఆర్టికల్ వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యాసకర్త అశోకుని ప్రశంసించారు. చిన్న వయసులో ఒక మేధావిగా అనునిత్యం ప్రజల కోసం మేధస్సును ఉపయోగించి అద్భుతమైన వ్యాసాలు రాయడం, కవిగా రచయితగా రాణిస్తున్న వ్యక్తిగా అశోకుని ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలను కోరారు. సమాజసేవే ముఖ్యమని సేవాభావంతో ముందుకు పోవాలని సూచించాడు. అశోక్ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వికలాంగుల రాజకీయ చైతన్య సదస్సు జరుపుతామని హైకోర్టు జడ్జిని ఆహ్వానించగా వికలాంగులలో ఇంకా చైతన్యం రావాలి. అది ఓటు హక్కు ద్వారానే సాధ్యమవుతుంది ఆ విధంగా వికలాంగులు అందరూ చైతన్యం కావాలని అశోక్ సూచించాడు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ సంస్థ అధ్యక్షులు గోవర్ధనాచారి, కవి గాయకుడు వెల్లంకి గద్దర్ బండ్ల కృష్ణ, లైబ్రేరియన్ తాటిపాముల స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పలుగుమిది నల్లపోచమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**హత్నూర మండలం వెలుతురు మార్చి 24:**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం, శేర్ ఖాన్ పల్లి పల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ పలుగుమిది నల్లపోచమ్మ దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కాట సుధా గారిని ఘనంగా సన్మానించారు.

## శ్రీ వీరభద్ర స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**గుమ్మడిదల వెలుతురు మార్చి 24:**
గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవం లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాట సుధా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. వారు మాట్లాడుతూ భక్తుల నమ్మకంతో ఆలయ మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని, ప్రజలంతా శాంతి, సంపదలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు.

## చంద్రమౌళిడికి పుష్పార్చన



**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 24 :**
నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలోని చంద్రమౌళీశ్వరుడికి సోమవారం ప్రత్యేక అభిషేక, మహా హారతి కార్యక్రమం చేపట్టారు. ఉదయం నుండే భక్తులు భక్త మార్కండేయుడి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా మహిళలు చంద్రమౌళీశ్వర స్వామికి పురోహితులు కృష్ణస్వామి ఆధ్వర్యంలో పుష్పార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు గుజ్జేరి వెంకటేశం స్వరూప దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈద్గాలో ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ కు అన్ని సౌజర్యాలు కల్పించాలి

- **అబ్దుల్ హన్నన్ జావిద్, మాజీ కోహిర్ ఎంపిటిసి.2**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 24:**
ఈ నెల 31 వ తేదీన ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు కోహిర్ పురపాలక శాఖ పరిధిలోని ఈద్గా ప్రాంతాన్ని కమిషనర్ మాజీ కోహిర్ ఎంపిటిసి.2 అబ్దుల్ హన్నన్ జావిద్ తో కలిసి పరిశీలించారు. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ కు వచ్చే భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ సిబ్బంది ద్వారా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీచ్చారు. ఈ సందర్భంగా అబ్దుల్ హన్నన్ జావిద్ కమిషనర్ తో మాట్లాడుతూ ఈద్గా ప్రాంతంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చెయ్యాలని, భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, నమాజ్ కు వచ్చేవారికి షామియానాలు వేయాలని కోరగా కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 24 :**



నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ప్రతి బుధవారం సాయంత్రం 6:30 నుండి 7:30 వరకు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నక్క నరసింహులు, బాయిని శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలో కొనసాగుతుంది. కావున ఇట్టి కార్యక్రమంలో మహిళలు, పురుషులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని పారాయణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము. ఇట్లు భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వరుడి ఆలయం పద్మశాలి సంఘం నారాయణఖేడ్..

## సంస్థాన్ నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- **సాగు నీటి ప్రాజెక్ట్ తో శాశ్వత పరిష్కారం చూపాలి**
- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చి24:**
సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లలో నీళ్లు లేక వరి చేనులు అన్ని ఎండిపోతున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,మండలంలోని పలు రైతుల వరి చేన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం మండలానికి ఎటువంటి సాగునీరు ప్రాజెక్టు లేదు కావున మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరూ అనాదిగా భూగర్భ జలాల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూ వస్తున్నారు కానీ వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పొట్టకొచ్చిన వరి చేన్లు ఎండిపోవడంతో ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి వరి రైతులందరూ తీవ్ర నష్టాలకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి,సంస్థాన్ నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని,ఎండిపోయిన వరి పంటకు ప్రతి ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం



చెల్లించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురై రైతులు నష్టాలపాలు కాకుండా సంస్థాన్ నారాయణపురం మండలానికి సాగునీటి ప్రాజెక్టులు తీసుకురావాల్సిన బాధ్యత ఈ జిల్లా మంత్రులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి,మీద ఉన్నదని ఆయన ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్,జిల్లా నాయకులు వంగరి రఘు,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్,సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు గవ్వల ఆంజనేయులు,బద్దం బాలరాజ్ గౌడ్,కామిశెట్టి నవీన్,తదితరులు,పాల్గొన్నారు.



**సత్తుపల్లి నియోజకవర్గంలో పెనుబల్లి కల్లూరు సత్తుపల్లి మండలాల్లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై వర్క్ షాపు లో పాల్గొని కార్యకర్త లకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ గురించి తెలియ చేయడం అలాగే వివిధ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు కార్యకర్తల తో కలిసి పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వీ రమేష్**

వెలుతురు సత్తుపల్లి నియోజకవర్గం మార్చి 24:

## ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

### బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్ వెలుతురు మార్చి 24:**
ఉపాధిహామీ కూలీలు పని చేస్తున్న పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించి కూలీలకు రక్షణ కల్పించాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ కోరారు సోమవారం రోజున బి కె యం యు ఆధ్వర్యంలో చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పని చేస్తున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు, మౌళిక వసతులు లేక తీవ్ర ఎండ ప్రభావంతో



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని,మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని,వో ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణి చేయాలని, దూర ప్రదేశాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామ సభలో గుర్తించిన పని ప్రదేశాలు కూలీలకు అనువుగా లేక పోవడం వల్ల మేటి పెట్టిన కొలుతలకు అనుగుణగా పని చేయలేక పోతున్నారని, గడ్డ పారలతో తవ్విన మట్టి రావడం లేదని దీనివల్ల రోజుకు 100 రూపాయలు కూలీ పడడం లేదని అన్నారు. కూలీలకు గడ్డపార, పార పదును చేయించడానికి డబ్బులు చెల్లించాలని, అధికారుల పర్యవేక్షణ ఎల్లవేళలా ఉండాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రెట్లను 600 రూపాయలకు పెంచాలని, 200 రోజులు కూలీలకు పని కల్పించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జనార్ధన్, లక్ష్మి, రజిత, మాధవి, కనుకవ్వ శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలి.**
- **టి.బి కో ఆర్డినేటర్ అశోక్.**

**కరీంనగర్ వెలుతురు మార్చి 24:**



నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్, యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ టీబీ డే కార్యక్రమాన్ని ట్రైబల్ డిగ్రీ కళాశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిబి జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ హాజరై వరల్డ్ టీబి డే ని ఉద్దేశించి మాట్లాడారు. టీబీ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని,అనుమానం ఉన్న వారంతా టీబి పరీక్ష చేయించుకోవాలన్నారు. ప్రాథమిక దశలోనే టీబీని గుర్తించి మందులు వాడితే సులభంగా నయమవుతుందన్నారు. ప్రభుత్వాసుపత్రి లోనూ టీబీ పరీక్ష అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి టీబీ తొందరగావ్యాపి స్తుందని,అందువల్ల సమతుల పోషకాహారం తీసుకోవాలని సూచించారు. టీబీ వ్యాధి పరీక్షలకు ప్రైవేట్ ఆసుపత్రిలో రూ.15 వేల వరకు ఖర్చు అవుతుందని,ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పరీక్ష ఉచితంగా చేయడంతో పాటు మందులు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రతి నెలా టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న రూ.500 పోషకాహారానికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల కు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్,అధ్యాపకులు, యువశక్తి యూత్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## 100 మందికి 105 ఫోన్లు...

**హైదరాబాద్, మార్చి 24 ( వెలుతురు)**
తెలంగాణలో మొబైల్ వినియోగదారులు ఉన్న జనాభా కంటే ఎక్కువ ఉన్నట్టు ట్రాయ్ ఓ నివేదిక విడుదల చేసింది. సెప్టెంబర్ వరకు ఉన్న డేటా ప్రకారం తెలంగాణలో టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య 4.19 కోట్లు. ఇందులో మొబైల్ వినియోగదారులు 4.4 కోట్ల మంది, ల్యాండ్‌లైన్ వినియోగదారుల 15.25 లక్షల మంది ఉన్నారు. రాష్ట్ర వైర్‌లెస్ టెలీ డెన్సిటీ 105.32 శాతం అంటే ప్రతి 100 మందికి 105కిపైగా మొబైల్ ఫోన్లు ఉన్నట్టు నివేదికలో తేలింది. ఈ డెన్సిటీలో గోవా టాప్‌లో ఉంటే తర్వాత స్థానం కేరళది. అనంతరం హర్యానా మూడో స్థానం ఉంది. తెలంగాణ నాల్గో స్థానంలో ఉంది. టాప్‌లో ఉన్న గోవాలో ప్రతి వందమందికి 152 ఫోన్‌లు కలిగి ఉన్నారు. కేరళ-115, హర్యానా 114 శాతం ఉందన్నమాట. డిజిటల్ కనెక్టివిటీలో తెలంగాణ కు ఇదో మైలురాయిగా చెప్పవచ్చు. ప్రస్తుతం జాతీయ సగటు 82 శాతమే ఉంటే తెలంగాణ వంద దాటిపోయింది. ఇది తెలంగాణ వ్యాప్తం గా డిజిటల్ సదుపాయాలు ఏ స్థాయిలో విస్తరిస్తున్నాయో అర్థం చేసుకో వచ్చు. టెలిఫోన్ వినియోగంలో గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. గ్రామాల్లో 39 శాతం ఉంటే... పట్టణాల్లో 60 శాతంపైగా ఉంది. మొబైల్ ఫోన్ల వినియోగంలో గ్రామాల్లో 41శాతం ఉంటే... పట్టణాల్లో 59శాతంగా ఉంది. ల్యాండ్‌లైన్ ఫోన్‌లను గ్రామాల ల్లో కేవలం నాలుగు శాతం మందే వాడుతుంటే పట్టణాల్లో పట్టణాల్లో 96 మంది యూజ్ చేస్తున్నారు. డిజిటల్ కనెక్టివిటీని విస్తరించడానికి, ఇంటర్నెట్ యాక్సెస్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు కీలక పాత్ర పోషించాయి. మొబైల్ నెట్‌వర్క్ కవరేజీ మెరుగుపరిచి ఇంటర్నెట్ సేవలు అందడంతో ఎక్కువ మంది డిజిటల్ వైపు మొగ్గుతున్నారు. ఇది గ్రామీణ, పట్టణ జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి.

## రాచాలకు బ్రహ్మారథం పడుతున్న జనం

- **ఏదుల మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించండి**
- **వర్షాలు సంవృద్ధిగా కురిసినా తాగునీటికి కటకట!**
- **ప్రత్యేక శాఖ ఉన్నా అధికారుల పట్టింపేది?**
- **మార్నింగ్ వాక్ లో రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి జిల్లా వెలుతురు మార్చి 24:**
ఏదుల మండలంలో కనీస సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం ఏదులకు చేరుకున్న రాచాలకు మాజీ సర్పంచ్ మశన్న ఆధ్వర్యంలో బాణసంచా, డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో స్థానిక ప్రజలతో కలిసి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నడక కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడి



వసతులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో 164 మంది విద్యార్థులు ఉన్నారని, తరగతి గదులు మాత్రం రెండే ఉండటంతో...శిథిలావస్థలో ఉన్న భవనాల్లోనే విద్యను అభ్యసిస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరితగతిన నూతన భవనాలను నిర్మించడంతో పాటు ఒక బోర్ వేయించి, విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించాలని కోరారు. స్థానికంగా గతంలో ఉన్న బస్సు షెల్టర్ రోడ్డు విస్తరణలో పోవడంతో ప్రస్తుతం ప్రయాణికులకు షెల్టర్ లేకుండా పోయిందని, కావున ప్రయాణికుల సౌకర్యార్థం ఒక బస్టాండ్ నిర్మించాలన్నారు. తమకు విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, ప్రస్తుతం చిన్నంబావి ఫీడర్ నుంచి విద్యుత్తు సరఫరా చేస్తుండటంతో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, అక్కడి నుంచి కాకుండా చెన్నారం లేదా వనపర్తి ఫీడరుకు కలపాలని, అదే విధంగా రాజాపూర్ మరియు మాచుపల్లి నుండి ఏదుల మండల కేంద్రానికి బిటి రోడ్డు సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర సమస్యలపై మాజీ సర్పంచ్, తదితరులు రాచాలకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, మిషన్ భగీరథ నీరు వారానికోసారి కూడా రాకపోవడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్టానిక ప్రజలు రాచాలతో మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన రాచాల ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసినా అధికారుల సరైన ప్రణాళిక లేని కారణంగా తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయని, తాగునీటి కోసం ప్రత్యేక శాఖ ఉన్న కూడా అధికారుల పట్టింపేది అని మండిపడ్డారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎర్రగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మశన్న, బీసీ పొలిటికల్ జెఏసి మండల అధ్యక్షుడు గువ్వల హనుమంతు, ప్రధాన కార్యదర్శి జానకిరామ్, పరశురాం, జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్ రాష్ట్ర కార్యదర్శి వి వి గౌడ్ వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ కొత్తకోట పట్టణ కొత్తకోట అధ్యక్షుడు అంజన్న యాదవ్ శ్రీరంగపురం అధ్యక్షుడు నాగరాజు, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం ఊరు రామకృష్ణాపూర్కు చెందిన మెంగని శ్రీనివాస్ మందమర్రి శివారులో తనకు గల భూమిని కొందరు అక్రమంగా తనకు తెలియకుండా పట్టా చేయించుకున్నారని, ఈ విషయమై న్యాయస్థానంలో కేసు కొనసాగుతున్నందున ఇట్టి భూమిపై ఎలాంటి లావాదేవీలు, పట్టా మార్పులు జరగకుండా బ్లాక్ చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కత్తెరమల్ల లింగమూర్తి తన తాతల నుండి వస్తున్న పట్టా భూమిలో కొంత భాగాన్ని అమ్ముకుందామంటే రిజిస్ట్రేషన్ అవ్వడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండల కేంద్రానికి చెందిన నాగపురి శంకర్ తనకు గల భూమి ధరణి ద్వారా ప్రాణహిత- చేవెళ్ల పథకంలో భాగంగా తప్పిదంగా నోటిఫై చేశారని, తాను ఎలాంటి అవార్డు అమౌంటు, ఇతర లాభం పొందలేదని, ఇట్టి భూమిని సవరించి పహాణి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం చిన్నగుడిపేట గ్రామానికి చెందిన పెసరి మల్లేష్ కుటుంబంలో పంపకాలు జరుగగా తనకు వచ్చిన వాటా భూమి వివరాలు తన పేరిట ఆన్లైన్లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం సాలిగాం గ్రామానికి చెందిన నల్లగొండ వెంకటి తన భూమి పాల్వాయి ప్రాజెక్టు 'సాలిగాం' ఎర్రవాగు లింకు కాలువలో కోల్పోయానని, ఇట్టి భూమికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం చిన్నతిమ్మాపూర్ గ్రామానికి చెందిన పగిడి కవిత తాను గతంలో అంగన్వాడీ స్కూల్ టీచర్ , ఆయాగా పని చేయడంతో పాటు ప్రభుత్వం చేపట్టిన సర్వే ప్రక్రియలో రిపోర్టులు రాశానని, తనకు ఉపాధి కల్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ దివ్యాంగుల ఐక్యవేదిక ప్రతినిధి నగురారపు సుమన్ తన దరఖాస్తులో ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను ప్రతి దివ్యాంగుడికి కేటాయించాలని, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డు జారీ చేయాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులు దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పించాలని, ఇచ్చిన హామీ మేరకు పింఛన్ పెంచాలని, సదరం శిబిరాలలో స్లాట్లను 100కు పెంచాలని కోరారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ప్రతినిధి మాధవరపు వెంకటరమణరావు జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న, వరి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దాసరి సృజన తనకు లక్సెట్టిపేటలో రెండు పడక గదుల ఇల్లు వచ్చిందని, సంవత్సరాలుగా కిరాయి ఉంటున్న తమకు ఇల్లు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24**

జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఆక్స్ఫర్డ్, సింగరేణి ఉన్నత పాఠశాలలు, తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఆర్.టి.సి. బస్సులు, ప్రశ్నా, జవాబు పత్రాల రవాణా, బందోబస్తు, పారిశుద్ధ్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 3వ రోజు ఆంగ్ల పరీక్షకు 9 వేల 177 మంది హాజరు కావలసి ఉండగా 9 వేల 156 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని, గతంలో అనుత్తీర్ణులైన వారు 31 మంది హాజరు కావలసి ఉండగా 24 హాజరయ్యారని, మొత్తంగా 99.70 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని తెలిపారు. జిల్లా విద్యాధికారి 7 పరీక్షా కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 19 పరీక్షా కేంద్రాలను సందర్శించడం జరిగింది

## కన్నెపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమీషనర్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం కన్నెపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి, సిబ్బంది తో మాట్లాడడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వస్తాయి. పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ ఎస్ఐ గంగారాం ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మావోయిస్టుల వివరాలు పోస్టర్ ను పరిశీలించి వారి గురించి సిబ్బంది ని అడగడం జరిగింది. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న కన్నెపల్లి పోలీస్ స్టేషన్ భవనం ను పరిశీలించి, జరుగుతున్న పనులు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. సీపీ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, Nib ఇన్స్పెక్టర్ కర్ణాకర్, ఎస్ఐ గంగారాం ఉన్నారు.



# చొప్పదండి మండల పంట నష్టపోయిన రైతులను

- ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం సందర్శించి భరోసా కల్పించాలి
- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**చొప్పదండి వెలుతురు మార్చి 24:**



చొప్పదండి మండలంలో పంట నష్టపోయిన రైతులను ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కలుగ చేసి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు పంట నష్టపోయిన రైతులను, రాష్ట్ర మంత్రులు గాని, శాసనసభ్యులుగాని పరామర్శించకపోవడం విడ్డూరమని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి మండలం కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో అకాల వర్షం, గాలి దుమారాల ధాటికి దెబ్బ తిన్న వివిధ రైతుల మొక్కజొన్న, వరి పంటలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి తో కలసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యను తీసుకు వెళ్తామని భరోసా కల్పించారు. అనంతరం సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే సుమారు మూడు వందల ఎకరాల పంట నష్టం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలు రూపొందించి నివేదిక పంపమని క్షేత్ర స్థాయి ఆదికారులను అదేశించలేదని దీనితో గతంలో మాదిరే ఎలాంటి నష్ట పరిహారం అందదనే ఆందోళన లో రైతులు ఉన్నారని అందుకే స్థానిక శాసన సభ్యులు ఒక్కసారి నియోజక వర్గం పర్యటించి రైతుల్లో భరోసా నింపాలని ఆయన కోరారు. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు తయారు చేస్తున్న పంట నష్ట పరిహార నివేదికలు ఏ రోజుకారోజు గ్రామ, మండల పంచాయతీ నోటీసు బోర్డులో అంటించాలని ప్రజల అభ్యంతరాలను పరిష్కరించాలని సర్వే పారదర్శకంగా సాగాలని అంతే కాని అధికార పార్టీ నాయకుల దొడ్ల లో కూర్చుని నివేదికలు రూపొందించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒకవైపు భూగర్భ జలాలు తగ్గిపోయి రైతులు ఆందోళన లో ఉంటే మరోవైపు చేతికి అందివచ్చిన పంటలు అకాల వర్షాలతో నెలమట్టమవడం చూసి రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రకృతీ వైపరీత్యాలను తట్టుకోడానికి పంటల భీమాను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన చేతిగుర్తు ప్రభుత్వం ఇప్పుడు రైతులకు మొండి చేయి చూపడం వలననే ఇలాంటి విపత్తు సంభవించినప్పుడు రైతులు నష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు తోట కోటేష్ , గొల్ల గట్టయ్య , మొగిలి సారయ్య,, గన్ను నరసింహారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, దొంతి సారపు సంపత్ , గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలసాగరం అంజయ్య , సాదుల రమేష్ వెంకటరమణ ,బండారి సంపత్ రైతులు చీకటి శ్రీనివాస్ ,ఎడవల్లి లచ్చయ్య, దొంతి సారపు కనకయ్య ,గన్ను బుచ్చి రామ్ రెడ్డి ,వెంకటస్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# ఎండలు మండుతున్నాయి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24**



వేసవిలో అధిక ఉష్ణోగ్రత కారణంగా గురయ్యే వడదెబ్బ నుండి కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో మంచిర్యాల ఆర్.డి.ఓ. శ్రీనివాస్రావు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీప్రజ్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి లతో కలిసి వడదెబ్బ నివారణపై తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు, వడదెబ్బకు గురైన వారిని రక్షించేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. జిల్లాలోని ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, అనుబంధ శాఖల సిబ్బంది, ఐ.సి.డి.ఎస్. సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వారికి తీవ్రమైన శరీరక ఉష్ణోగ్రత, తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం, మూత్రం పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షికంగా / పూర్తిగా రోగి అపస్మారక స్థితికి చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. వడదెబ్బ తగలకుండా చల్లని నీడ ప్రదేశంలో ఉండాలని, ఉష్ణోగ్రత అతిగా ఉన్నప్పుడు గొడుగు ఉపయోగించాలని, తెల్లని వదులు దుస్తులు ధరించాలని, తలపై టోపీ / రుమాలు ధరించాలని, ఎండలో తేలికైన పనులు చేయాలని, ఉప్పు కలిపిన మజ్జిగ / నీరు త్రాగాలని, ఓ.ఆర్.ఎస్. సేవించాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వ్యక్తికి దుస్తులు వదులుగా ఉండేలా చేయాలని, ప్రాథమిక చికిత్స అందించి వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఎండలో తిరుగకూడదని, ముదురు రంగు, పాలిస్టర్, బిగుతు దుస్తులు ధరించకూడదని, మత్తు పానీయాలు, కూల్డ్రింక్స్ సేవించకూడదని తెలిపారు. జిల్లాలో 74 వేల 350 ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు ఉన్నాయని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో, ఆశ కార్యకర్తల వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 100 ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రాలు, 650 మంది ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలంలో, ఆరోగ్య కేంద్రంలో ఎపిడమిక్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, మండలాల వారిగా త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో వైద్యాధికారి, ఎస్.ఐ., తహశిల్దార్ సభ్యులుగా ఉంటారని, వడదెబ్బ కేసుల వివరాలు, మరణాలను ధృవీకరిస్తారని తెలిపారు. జిల్లాలోని రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్లు, ఉపాధిహామీ పథకం పని ప్రదేశాలలో, చౌకధరల దుకాణాలు, జిల్లాలో గుర్తించబడిన 40 ఇటుకబట్టీలు, నిర్మాణ ప్రాంతాలలో, సింగరేణి గనులలో ఓ. ఆర్.ఎస్. అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఎన్.సి.డి. నోడల్ అధికారిగా డా? ప్రసాద్ ను నియమించడం జరిగిందని, రోజువారిగా ఉష్ణోగ్రతలను పరిశీలించి, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమలు, నిర్మాణ సంస్థల ప్రదేశాలలో వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించాలని, జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీలు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్లు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు వివరించాలని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాలలో పని చేసే సమయాలపై కార్యచరణ రూపొందించి వడదెబ్బ నుండి కాపాడుకోవడంలో రైతులు, కూలీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, ప్రధాన కూడళ్ళ వద్ద ఉష్ణోగ్రత తెలిసేలా ప్రదర్శించాలని, మిషన్ భగీరథ ద్వారా అంతరాయం లేకుండా ప్రజలకు త్రాగునీరు అందించేలా నిరంతరం పర్యవేక్షించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవిలో అటవీ, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అనంతరం వడదెబ్బ నివారణ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యాధికారులు డా. సుధాకర్నాయక్, డా. ఎస్. అనిత, డా. సీతారామరాజు, డా. అనిల్, ఎపిడమలిస్ట్ సుమన్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24**



జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీప్రరాజ్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి రవీందర్రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాలీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం " అవును మనం టి.బి.ని అంతం చేద్దాం " అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధికి కారణమయ్యే మైక్రో బ్యాక్టీరియా ట్యుబర్క్యులోసిస్ను ఈ రోజున కనుగొనడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 5 ట్రీట్మెంట్ యూనిట్లను మంచిర్యాల, బెల్లంపల్లి, లక్సెట్టిపేట, మందమర్రి, చెన్నూర్లలో ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఇప్పటి వరకు 1 వేయి 278 కేసులను గుర్తించి 871 మందికి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, క్షయ వ్యాధిగ్రస్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నెల 1000 రూపాయల చొప్పున పౌష్టికాహారం కోసం నిక్షయ్ పోషణ్ యోజన క్రింద ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఇప్పటి వరకు జిల్లాలో 671 మందికి సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి టి.బి. ముక్త్ భారత్ పథకంలో భాగంగా జిల్లాలోని 7 టి.బి. ముక్త్ గ్రామపంచాయతీలను నిర్ణయించడం జరిగిందని, ఇందులో చెన్నూర్ మండలం పొక్కూర్, కాసిపేట మండలం పల్లంగూడ, వేమనపల్లి మండలం సుంపుటం, జైపూర్ మండలం నర్వ, హాజీపూర్ మండలం పద్దనపల్లి, భీమిని మండలం వీగాం, జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 10 మంది టి.బి. వ్యాధిగ్రస్తులకు హిందూ సేవక్ సమాజ్-మంచిర్యాల, పెన్నిధి వాలంటరీ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పౌష్టికాహార కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని, వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, తరువాత సకాలంలో మందులు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం క్షయవ్యాధి నిర్మూలనపై అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. క్షయ వ్యాధి నివారణలో ఉత్తమ సేవలు అందించిన 22 మంది వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్, ప్రోగ్రామ్ అధికారి సుధాకర్నాయక్, ఉప జిల్లా వైద్యాధికారి డా. ఎస్. అనిత, డా. సీతారామరాజు, డా. ప్రసాద్, డా. కోటేశ్వర్రావు, డా. అనిల్, డా. హరిశ్చంద్రారెడ్డి, టి.బి. సమన్వయకర్త సురేందర్, డి.పి.ఓ. ప్రశాంతి, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమీషనర్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24**

రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మావోయిస్టు ప్రభావిత కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లను చేరుకొన్న సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలు, సరిహద్దు ప్రాంతాల వివరాలు, గతం జరిగిన సంఘటనల వివరాలు,ఈ ప్రాంతం గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా, మావోయిస్టులకు సంభందించి మరియు వారి కదలికలు ఈ ప్రాంతంలో ఉన్నాయా అని అడగడం జరిగింది. ప్రాంత లోని సానుభూతి పరులు, మిలిటెంట్స్, మావోయిస్టులకు సంభందించి మరియు వారి కదలికలు అధికారులను, సీనియర్ సిబ్బంది అడిగి తెలుసు కోవడం జరిగింది. సిబ్బంది విధుల్లో ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది తో మాట్లాడి వారి వివరాలు, చేస్తున్న విధులు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సీపీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, NIB ఇన్స్పెక్టర్ కర్ణాకర్, చెన్నూర్ రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, నీల్వాయి ఎస్ ఐ శ్యామ్ పటేల్ ఉన్నారు.






## ఆరోగ్య సమస్యలు ఉన్నా పట్టించుకోలేదు

- ఒకే ఏడాదిలో ఐదుసార్లు గుండెపోటు
- తీవ్ర మనోవేదనకు గురైన తహసీల్దార్ గుండెపోటుతో మృతి

**కామారెడ్డి, మార్చి24( వెలుతురు):**
ఆ దంపతులిద్దరు ప్రభుత్వ ఉద్యోగులు. దంపతులిద్దరూ ఒకేచోట పనిచేసే అవకాశం ఉన్నా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల ఏడాదిన్నర కాలంలో వరుసగా ఐదుసార్లు బదిలీ చేశారు. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఆయన గుండెపోటుతో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఓ ప్రభుత్వాధికారి అధికారుల వేదనతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. తోటి ఉద్యోగులు తెలిపిన ప్రకారం.. నాలుగు రోజుల క్రితం తహసీల్దార్ల బదిలీల జాబితా వెలువడింది. ఇందులో బాన్సువాడ ఆర్టీవో కార్యాలయంలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ (59)ని ఎల్లారెడ్డి ఆర్డీవో ఆఫీస్‌కు బదిలీ చేశారు. సర్కార్ ఉత్తర్వుల మేరకు ఆయన ఈ నెల 24న విధుల్లో చేరాల్సి ఉంది. అయితే మార్చి 22న అర్ధరాత్రి విజయ్ కుమార్ గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆయన ఆదే రోజు మృతి చెందారు. విజయ్‌కుమార్ స్వగ్రామం ఆర్మూర్. ఆయన భార్య ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. వీరి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. భార్యాభర్తలు ఒకే దగ్గర పనిచేసేందుకు అవకాశమున్నా, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఏడాదిన్నరలో ఐదుసార్లు బదిలీ చేశారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా నిర్మల్ జిల్లాకు బదిలీ చేశారు. ఆ తర్వాత మళ్లీ నిబంధనలకు విరుద్ధంగా ఆదిలాబాద్ జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారు. స్పౌస్ కోటాలో నిజామాబాద్‌కు బదిలీకి ప్రయత్నం చేయగా అతడి విజ్ఞప్తిని అధికారులు పట్టించుకోకుండా కామారెడ్డికి బదిలీ చేశారు. అనారోగ్య సమస్యలు ఉన్నాయని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా కామారెడ్డి జిల్లాలో మరో మూడు సార్లు బదిలీ చేశారు. ఇలా తరచూ బదిలీలతో విసిగెత్తి తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన విజయ్ కుమార్‌కు గుండెపోటు వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం అర్ధరాత్రి మృతి చెందారు.

## పల్లెల్లో పడేకేసిన పాలన

- సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు
- పల్లెల దుస్థితిపై కేసీఆర్ మండిపాటు

**హైదరాబాద్, మార్చి24( వెలుతురు):**
కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## నా సస్పెండ్‌పై ఎందుకు బులెటెన్ విడుదల చేయలేదు

- జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ లోపలకు వెళ్లకుండా అడ్డుకున్న మార్షల్
- కాంగ్రెస్ పాలనకు పరాకాష్ట
- ప్రజాధనం వృథా చేస్తున్న మంత్రులు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):**
తన సస్పెండ్‌పై ఎలాంటి బులెటిన్ విడుదల ఎందుకు విడుదల చేయలేదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ దుర్మార్గపు పాలనకు ఇది ఒక నిదర్శనమని ఆయన ఆరోపించారు. సోమవారం ఆయన శాసనసభ సమావేశాలను ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 27 వరకు బడ్జెట్ అసెంబ్లీకి వచ్చారు.. అయితే సభ లోపలికి వెళ్లకుండా చీఫ్ మార్షల్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదు. సస్పెండ్ చేశారో లేదో కనీసం ఆధారాలు లేవు. బులెటిన్ ఇస్తే నేను రానని తెలిపారు. లేదంటే సభాపతిని కలుస్తానని పేర్కొన్నారు. నేను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదని ఆరోపించారు. ఎలాంటి రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అరాచకత్వానికి ఇది పరాకాష్ట అన్నారు. మంత్రులు జవాబివ్వలేక ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారు.' అని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా మంత్రులు దావత్‌లకు కూడా ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఒక గంట ప్రయాణానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్లడం అవసరమా అని ప్రశ్నించారు. నిన్న జాన్‌పాడ్‌లో దావత్‌కు కూడా జానారెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్వశ్చన్ అవర్ రద్దు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై శాసనసభలో లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు లేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వ దుర్మార్గపు చర్యల వలన చనిపోయిన వారి కుటుంబాలు ఎంతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు.

## నగరంలో వరుస హత్యలపై హడల్

- పట్టపగలే లాయర్ హత్య

**హైదరాబాద్, మార్చి24( వెలుతురు):**
నగరంలో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఆదివారం ఓ వ్యక్తిని పాత కక్షల నేపథ్యంతో దారుణంగా నరికి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే సోమవారం ఉదయం పట్టపగలు మరో దారుణం చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగా ఓ లాయర్ దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే.. చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో సోమవారం ఉదయం ఓ లాయర్ దారణహత్యకు గురయ్యాడు. అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయెల్‌ను దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. తీవ్రగాయాల పాలైన అతడిని వెంటనే అపోలో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ లాయర్ ఇజ్రాయెల్ మృతి చెందాడు. అడ్వకేట్ ఇజ్రాయెల్ ఇంట్లో ఓ మహిళ కిరాయికి ఉంటున్నది. ఆమెను దస్తగిరి అనే ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గతకొంతకాలంగా వేధిస్తున్నాడని ఇజ్రాయెల్‌ను ఆశ్రయించింది. దీంతో బాధితురాలి తరఫున ఇజ్రాయెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న దస్తగిరి లాయర్ ఇజ్రాయెల్‌పై కక్షపెంచుకున్నాడు. నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా? అంటూ దస్తగిరి సోమవారం ఉదయం అడ్వకేట్‌పై దాడిచేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదుచేసి నిందితుడిన అదుపులోకి తీసుకున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం చోటు చేసుకోవడంతో స్థానికులు భయంతో హడలెత్తిపోయారు.

## హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా పదోన్నతి

- పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది
- పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ ఏఎస్ఐ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా సిపి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా





నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాల నిందితుల అరెస్టు

### 247 కేజీల పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు
### ఐదుగురు కొనుగోలుదారులు , ముగ్గురు డ్రైవర్ల అరెస్టు, పరారీలో సూత్రధారి
### నిందితుల వివరాలను వెల్లడించిన మంచిర్యాల డిసిపి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24**
రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా (ఐపీఎస్) , మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రోజున నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగింది. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను పట్టుకొని నిందితులను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. సోమవారం రోజున తాండూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అచ్చులాపూర్ గోపాల్ నగర్ కు మధ్యలో సన్యాసి మఠం వద్ద డీసీఎం వ్యాన్ లో నుండి కారులో నకిలీ పత్తి విత్తనాలను డంపు చేస్తున్నారని సమాచారం రావడంతో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీ చేయగా అందులో పత్తి విత్తనాలు లభ్యమైనట్లు గుర్తించారు. 247 కేజీల పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని అచులపూర్



గ్రామానికి చెందిన ఐదుగురు కొనుగోలుదారులు వీటిని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని రవాణా సరఫరా చేస్తున్న ముగ్గురు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నామని అదేవిధంగా నకిలీ పత్తి విత్తనాల అమ్మకానికి ప్రధాన సూత్రధారి పరార్ లో ఉన్నట్లు డిసిపి వెల్లడించారు. నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని అదే విధంగా ఈ విత్తనాలు వాడటం వల్ల పర్యావరణం పై కూడా ప్రభావం చూసే అవకాశం ఉందన్నారు. గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు ప్రభుత్వం సరఫరా చేసే పత్తి విత్తనాలను వాడాలని అదేవిధంగా లైసెన్సు అనుమతి పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో మందులను తీసుకొని రసీదును తప్పకుండా తీసుకోవాలని అన్నారు .రైతులు దళారుల మాయమాటలు నమ్మి ఈ నకిలీ విత్తనాల బారి నుండి మోసపోకుండా ఉండాలని మా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా అవగాహన కార్యక్రమాలను కూడా పెట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లుగానే అమ్ముతున్నట్లుగాని సమాచారం తెలిస్తే తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని డిసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ఎస్సై కిరణ్ కుమార్ తో పాటు సిబ్బంది ఉన్నారు. నేరస్తుల వివరాలు: స్వాదినం చేసుకున్న సొత్తు మనోహర్ రెడ్డి ( పరారి) (550) నకిలీ పత్తి విత్తన పాకెట్స్ (247 KGs)విలువ రూ 6,17,500/-శేగ్గం సందీప్, DCM TG19T1362 గాడిపల్లీ సత్యనారాయణ, TATA CAR TS19D0982 బొగే సాయి కిరణ్ కుమార్ మైదాం నారాయణ, పొట్లపల్లి రమేష్, కుంచె వెంకటేష్ , కోడిపెల్లి సత్యం, పుప్పల తిరుపతి, మల్లేష్ ( పరారి).

## భారతీయ జనతా పార్టీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24**
బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎలక్షన్ దేశమంతటా ఒకే ఎన్నిక నిర్వహించుకోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం జరగదని అన్నారు దేశం మరింత అభివృద్ధిలోకి వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు, దేశ ప్రజలు అధిక సంఖ్యలో ఓటును వినియోగించుకునే అవకాశం ఉంటుందని కొన్ని సమయాలలో కొంతమంది ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితిలో ఉందని తెలియజేశారు దేశ అభివృద్ధి కూడా ఉంటుందని వారన్నారు, తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.






ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నౌనూరి సుధీర్ గౌడ్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ జిల్లా కార్యదర్శి గోవర్ధన్ పట్టణ వన్ ఎలక్షన్ వన్ నేషన్ కన్వీనర్ కునిరాజుల అరవింద్ సీనియర్ నాయకులు కేశవరెడ్డి జీదుల రాములు దూది ప్రకాష్ వడ్నాల స్వామి డాక్టర్ బ్రహ్మానందం జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల ఎస్సీ మోర్చా కార్యదర్శి కోడి సురేష్ కల్లేపల్లి నవీన్ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్ తాండూర్ మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి సల్లం సుమలత లీగల్ సెల్ కన్వీనర్ నల్లుల సంగీత బూత్ అధ్యక్షులు ఎర్రోజు శ్రీనివాస్ కోదాటి కళావతి ఇల్లందుల ఊహ ప్రసన్న గంపల చంద్రమౌళి ఓం సాయి గౌస్ షేక్ బాబా గర్రెపల్లి రాకేష్ గుమాస రాజేష్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నయీమ్ ఆస్తులపై అక్రమార్కుల కన్ను

**నల్గొండ, మార్చి24( వెలుతురు):**
నయీమ్ ఎప్పుడో ఎన్‌కౌంటర్‌లో పోయాడు. కానీ.. అతను సంపాదించిన అక్రమాస్తులు అలాగే ఉన్నాయి. ఇప్పుడు.. నయీమ్ పేరుపై ఉన్న అక్రమ భూములపై కొందరి కన్నుపడింది. సిట్ విచారణతో.. నయీమ్‌కు సంబంధించిన భూముల్ని ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టింది. కానీ.. కొందరు బడాబాబులు అధికారులతో కలిసి.. ఆ భూముల్ని రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారుస్తున్నారు. ఇప్పుడు మీరు చూస్తున్న ఈ వెంచర్.. చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలోనిది. విజయ్ జేబీ ఇన్‌ఫ్రా పేరిట భారీ హోర్డింగులు పెట్టి.. 222 ఎకరాల లే అవుట్ అంటూ ప్రకటనలిస్తున్నారు. అయినా.. అధికారులు పట్టించుకోవట్లేదు. 1991లో ఎస్వీఎస్ రియల్ పేరుతో.. 108 ఎకరాల స్థలం ఇది. తర్వాత.. విజయ్ జేబీ ఇన్‌ఫ్రా వాళ్లు కొనుగోలు చేసి.. 222 ఎకరాల మెగా లేఅవుట్‌గా డెవలప్ చేశారు. ప్లాట్లు అమ్మేస్తున్నారు. అక్కడున్న పరిస్థితుల్ని తెలుసుకోగా.. కేవలం 108 ఎకరాల భూమి మాత్రమే లేఅవుట్‌కి సంబంధించింది. సర్వే నెంబర్ 12, 13, 14లో ఉన్న 56 ఎకరాలు నయీమ్ పేరిట ఉన్న భూములు. అదేవిధంగా సర్వే నెంబర్ 17, 18లో 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇలా.. మొత్తంగా 80 ఎకరాల భూముల్ని.. అక్రమంగా వెంచర్‌లోనే కలిపేశారు. 108 ఎకరాలున్న



లేఅవుట్‌ని.. 222 ఎకరాలుగా చూపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని బిగ్ టీవీ వెలుగులోకి తీసుకురావడంతో.. హోర్డింగుల్లో 222 ఎకరాలు కనబడకుండా కవర్ చేశారు. విజయవాడ హైవే నుంచి వెంచర్‌లోకి వేసిన రోడ్డుకు.. 30 ఫీట్ల వరకే పర్మిషన్ ఉంది. అడ్డదారిలో.. 60 ఫీట్ల రోడ్డు కోసం పర్మిషన్ తెచ్చుకోవడం కూడా చర్చనీయాంశంగా మారింది.దవిజయ్ జేబీ ఇన్‌ఫ్రా వెంచర్ వ్యవహారాన్ని..యాదాద్రి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై సీరియస్‌గా స్పందించిన అధికార యంత్రాంగం.. ఆర్డీవోతో విచారణ జరిపిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి.. లే అవుట్ కేవలం 108 ఎకరాలు మాత్రమేనని చెబుతున్నారు. జనాన్ని మోసం చేసేలా.. 222 ఎకరాలుగా చూపుతూ.. ప్రభుత్వ భూమిని కాజేయాలని చూసిన విజయ్ జేబీ ఇన్‌ఫ్రాపై చర్యలు తీసుకుంటామంటున్నారు.నయీమ్ పేరిట ఉన్న భూములు నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ.. కొందరు బడా వ్యాపారులు రాజకీయ పలుకుబడితో, అధికారుల అండదండలతో కలిసి అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని.. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పార్లమెంట్ క్యాంటీన్‌లో అరకు కాఫీస్టాల్

- ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- హాజరైన మంత్రి పీయూష్ గోయల్ జువల్ ఓరం






**న్యూఢిల్లీ,మార్చి24( వెలుతురు):**
ఇకపై పార్లమెంట్‌లో ఎంపీలంతా అరకు కాఫీని రుచిచూసేలా స్టాల్‌ను ప్రారంబించారు. ఇందుకోసం సోమవారం క్యాంటీన్ సంగం-1లో అరకు కాఫీ స్టాల్‌ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు.. కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్ ఓరం, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితోపాటు కూటమి ఎంపీలంతా అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అవకాశం ఇవ్వడంతో... పార్లమెంట్ ఆవరణలో అరకు కాఫీ స్టాల్ అందుబాటులోకి వచ్చింది. 2 కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద ఈ స్టాల్స్ ఏర్పాటు చేశారు.. దీనికి సంబంధించి సోమరవారం నుంచి కాఫీ స్టాల్స్ అందుబాటులోకి వచ్చాయి.. కాఫీ స్టాల్స్ ప్రారంభం కోసం రెండ్రోజుల ముందే గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. ఏపీ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా అక్కడే ఉన్నారు. అరకు కాఫీకి ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏపీ గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతున్నందుకు గర్వంగా కూడా ఉందని తెలిపారు. గిరిజనలుకు ఉపాధి కల్పించి, వారి కాఫీని ప్రమోట్ చేయడానికి చంద్రబాబు నిర్ణయం మేరకు ఇక్కడ కాఫీ స్టాల్ ఏర్పాటు చేశామని మంత్రి రమ్మోమన్ నాయుడు తెలిపారు. ఈ కాఫీ రుచి చాలా బాగుందని కేంద్రమంత్రి కిరణ్ రిజు తెలిపారు. మంత్రి పీయూష్ గోయల్ కూడా అరకు కాఫీని అభినందించారు. మనమంతా ఈ కాఫీని ప్రమోట్ చేయాలన్నారు. అరకు కాఫీ కోసం చంద్రబాబు ఇప్పటికే ఎక్కడికి వెళ్లినా ప్రమోట్ చేస్తున్నారు.

## పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):**



బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే క్వాష్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చారు. శ్యామలను అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. అలాగే సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఉదయమే శ్యామల విచారణకు వచ్చారు.

## ఎస్ఆర్‌నగర్‌లో భారీపేలుడు

- క్రిసెంట్‌కేఫ్ అండ్ బేకర్స్‌లో పేలిన సిలిండర్
- ఐదుగురికి గాయాలు



**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):**
ఎస్ఆర్‌నగర్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి చుట్టూపక్కల ఉన్న వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. సోమవారం ఉదయం క్రిసెంట్ కేఫ్ అండ్ బేకర్స్‌లో సిలిండర్ భారీ శబ్ధంతో పేలింది. పేలుడు ధాటికి షాప్‌లోని సామాగ్రి పూర్తిగా ఛిద్రమవ్వగా, ఐదుగురికి గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రమాద సమయంలో కేఫ్‌లో కస్టమర్లు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం...

### క్షయ వ్యాధి నివారణ పై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నాం..

### చికిత్స, పౌష్టికాహారం అందించి రోగులను ఆరోగ్యవంతులుగా చేస్తున్నాం.

### జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా. జె.ఉషారాణి




**విజయవాడ,మార్చి24( వెలుతురు):**
క్షయ వ్యాధి రోగులను గుర్తించి చికిత్సతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాధిని నివారించడం ద్వారా క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె.ఉషారాణి తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె. ఉషారాణి, డియం అండ్ హెచ్‌వో డా.యం. సుహాసిని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎ.వెంకటేశ్వరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. జె. ఉషారాణి మట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 10 చికిత్స కేంద్రాల ద్వారా 70 వేల 947 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గత ఏడాది 6,404 క్షయవ్యాధిగ్రస్తులకు, ఈఏడాది ఇప్పటివరకు 1,324 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. నిక్షయ్ పోషన్ యోజన పథకం ద్వారా వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల రూ.500లతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. రోగులకు అందించే 500 రూపాయలను మొత్తాన్ని ఈ నెల నుండి ప్రభుత్వం 1000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. క్షయ వ్యాధి సోకిన వారితో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో 48 నిక్షయ్ మిత్రలను ఏర్పాటు చేసి 2,411 మంది రోగులకు ప్రతి నెల పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గత ఏడాది జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులు లేని గ్రామాలుగా నందిగామ మండలం తొర్రగుడిపాడు, వత్సవాయి మండలం ఇందుగపల్లి, జి కొండూరు మండలం చిన నందిగామ, చంద్రలపాడు మండలం ఏటూరు గ్రామాలను గుర్తించడం జరిగిందని ఈ ఏడాది ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు, నందిగామ మండలం పల్లగిరి గ్రామ పంచాయతీలు ఎంపిక అయ్యాయాని ఆయా గ్రామాలకు జిల్లా కలెక్టర్ ద్వారా టిబి ముక్తి పంచాయతీ ప్రసంశా పత్రాలను అందజేస్తున్నట్లు డా. ఉషారాణి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. యం. సుహాసిని మట్లాడుతూ వైద్య అధికారులు, సిబ్బంది జిల్లాలో ప్రతి గ్రామంలో పర్యటించి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడేవారు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి టిబి లక్షణాలను ఉన్నవారికి పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలలో నిర్వహించే వైద్య పరీక్షలలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తే సంబంధిత రోగుల సమాచారాన్ని తప్పనిసరిగా జిల్లా క్షయ నివారణ అధికారిని దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. క్షయ సమూలంగా నివారించేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. క్షయ వ్యాధి రోగులకు సరైన పౌష్టికాహారం లభించక వ్యాధి నుండి ఉపసమనం పొందలేకపోతున్నారన్నారు. దాతలు ముందుకు వచ్చి రోగులకు ఆరు నెలలపాటు పౌష్టికాహారాన్ని అందించగలిగితే ప్రభుత్వం అందించే మందుల ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సంగ్ కళాశాల, డా. రమేష్ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు క్షయ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రదర్శించిన కళా రూపాలు, రంగవల్లులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అవగాహన ర్యాలీలో జిల్లా మలేరియా అధికారి డా. మోతిబాబు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శరత్, ప్రభుత్వ ఆసుపత్రి పల్మనాలజీ డిపార్టిమెంట్ హెచ్‌వోడి డా. సుధీనా, డా. శిరీష, డిప్యూటీ ఆర్‌యంవో డా.శోభారాణి, క్షయ వ్యాధి నివారణ అధికారులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, పాత ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

### పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్




**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తన ప్రమేయం లేకపోయినా డిబార్ చేశారని బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని, తానేం తప్పుచేశానని లబోదిబోమని విలపిస్తున్నాడు.

## స్వార్థం కోసమే నా తప్పుడు ఆరోపణలు

### - ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు



**అమరావతి, మార్చి24( వెలుతురు):**
మాజీ మంత్రి విడదల రజిని చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారని, మావాళ్ళకు ఒక న్యాయం, బయటివారికి ఒక న్యాయం ఉండదని అన్నారు. ఫోన్ డేటా, భూముల విషయాలపై ఆరోపణలు చేశారని, 40 ఏళ్లుగా విజ్ఞాన్ విద్యాసంస్థలు నడుపుతున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్క ప్రాంతంలో తమకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదన్నారు. అమరావతిలో అనేక విద్యాసంస్థలు భూమికోసం దరఖాస్తు చేసుకున్నాయని, తమ వైపు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వేలం వేస్తే మిగతా వారితో పాటు పాల్గొని అధిక ధర చెల్లించి భూమిని పొందామని తెలిపారు. ఇదంతా రజినీతో ఎవరు మాట్లాడించారో తనకు బాగా తెలుసునని అన్నారు. ఒకరిని విమర్శించే ముందు వివరాలు తెలుసుకోవాలని నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే నవ్వులపాలవుతారని అన్నారు. విడదల రజిని మాదిరిగా అబద్ధాలు చెప్పలేనన్నారు. రజినీ తన స్వార్థం కోసం అధికారులను బెదిరించి డబ్బులు లాక్కున్నారని ఆమెపై ఫిర్యాదులు ఉన్నాయన్నారు. పోతారం భాషా, ఎంపీపీ శంకర్ రావు, ముత్తా వాసు, గోల్డ్ శ్రీను, మున్నంగి, అబ్బాస్ ఖాన్, నాగయ్య, ఇలా చాలా మంది దగ్గర రజనీ డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వలేదన్నారు. పది రోజుల క్రితం ఒక మధ్యవర్తిని తన దగ్గరికి పంపించి ఈ కేసును ఆపమని రాయబారం నడిపిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. ఆ స్టోన్ క్రషర్స్‌కు డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని చెప్పిన మాట నిజం కాదా.. తప్పులు చేసి, ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం అంటే ఎలా అని ప్రశ్నించారు.

## ఏపీ ఉద్యోగులకు శుభవార్త

**అమరావతి, మార్చి24( వెలుతురు):**
ఏపీ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబుబు అందించింది. ఉద్యోగుల బకాయిలను వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్టు ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం రూ. 6,200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధులు విడుదల అవుతున్నాయి. నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి మంగళవారం లేదా బుధవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. బకాయిలు జమ అవుతున్నాయని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ఈ మేరకు ధృవీకరించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విడుదలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ. 6,200 కోట్లు చెల్లించాలని సీఎం నిర్ణయించారు.

ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఏఐ కింద ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ రూ.6,200 కోట్లు విడుదల చేసింది. కాగా జనవరిలోనూ రూ.1,033 కోట్ల బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం చెల్లించిన సంగతి తెలిసిందే. కాగా దీనిపై ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలివ్వడంపై ఏపీ జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ వేడుకలకు రూ. 1,02,003 విరాళం



**ఆదిలాబాద్, మార్చి24( వెలుతురు):**
ఆ గ్రామంల బీఆర్ఎస్ పాలనలో జరిగిన మేలు మరువలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయినా.. ఆ పార్టీ చేసిన మంచిని మరువలేదు. దీంతో ఆ పార్టీ నిర్వహించే రజతోత్సవ వేడుకులకు తమవంతు సాయాన్ని ప్రకటించి పార్టీకి ఆదర్శంగా నిలిచారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా (కే) గ్రామస్థులు ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రూ.1,02,003 విరాళాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందజేయాలని నిర్ణయించారు సోమవారం మాజీ సర్పంచ్ మీనాక్షి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఇంటింటికి విరాళాలు సేకరించారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో గ్రామంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని గ్రామస్తులు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల ఫలితంగా తమకు ఉపాధి ఎంతో మెరుగుపడిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉన్న తాము వరంగల్ సభకు అందరం వెళ్తామని నిర్ణయించారు.

## రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

- ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు



**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):**
మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్‌ల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.



# వీటీ15పై వరుణ్‌తేజ్ ఆశలు

## హార్రర్, కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో మూవీ

టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం వీటీ15. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొరియన్ కనకరాజు (వీటీ15 వర్కింగ్ టైటిల్) ఫస్ట్ లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ఈ మూవీ సోమవారం పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ఘనంగా మొదలైంది. మేర్లపాక గాంధీ, క్రిష్, హీరోయిన్ రితికానాయక్ ఇతర టీం మెంబర్స్ సమక్షంలో ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ హౌస్ యూవీ క్రియేషన్స్ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ తెరకెక్కిస్తోంది. మేర్లపాక గాంధీ వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఈ డైరెక్టర్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. కాగా వీటీ 15 ఫస్ట్ లుక్‌లో డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుండగా.. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఇక వేట హాస్యాస్పదంగా మారితే అంటూ పోస్టర్‌లో రాసిన క్యాప్షన్ సినిమాపై ఆసక్తిని పెంచేస్తుంది. వరుణ్ తేజ్ చివరగా మట్కా సినిమాలో నటించగా.. బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఎఫ్ 3 తర్వాత సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్ తేజ్ మేర్లపాక సినిమాపై భారీగానే ఆశలు పెట్టుకున్నాడు.

# కుర్రాళ్ల మతిపోగుడుతున్న బాంధవి శ్రీధర్

బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడు దలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్యా", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కని పించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# ఉగ్రవాద కదలికలపై తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : రజనీకాంత్



సముద్రతీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపర్ స్టార్ రజనీకాంత్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొత్త వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా దేశంలోకి చొరబడే అవకాశం ఉందని.. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. మన దేశ కీర్తిని దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా చొరబడి విధ్వంసం సృష్టిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 26/11 ముంబై ఉగ్రదాడి ఘటనను రజనీకాంత్ ఉదహరించారు. ఈ దాడి ఘటనలో సుమారు 175 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అందువల్ల సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 100 మంది సీఐఎస్ఎఫ్ జవాన్లు పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు దాదాపు 7 వేల కిలోమీటర్ల సైకిల్ ప్రచార యాత్ర చేపట్టనున్నారని తెలిపారు. వారు మీ ప్రాంతాలకు వచ్చేటప్పుడు స్వాగతించాలని సూచించారు. కుదిరితే వారితో కొంచెం దూరం వెళ్లి వారికి సహకరించాలని కోరారు

# మీడియాపై రియా చక్రవర్తి ఆగ్రహం


## రియాకు మీడియా క్షమాపణలు చెప్పాలని డిమాండ్

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో బాలీవుడ్ నటి రియా చక్రవర్తి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నారు. సుశాంత్ మరణం వెనుక రియా, ఆమె కుటుంబ సభ్యుల పాత్ర ఉందని మీడియాలో సైతం వరుస కథనాలు వచ్చాయి. అయితే, తాజాగా ఈ కేసులో రియా ప్రమేయం లేదని సీబీఐ తేల్చింది. ఈ మేరకు రియా చక్రవర్తి, ఆమె కుటుంబానికి క్లీన్ చిట్ ఇచ్చింది. తీర్పు అనంతరం రియా చక్రవర్తికి సోషల్ మీడియాలో మద్దతు లభిస్తోంది. పలువురు నెటిజన్లు, ప్రముఖులు రియాకు క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నటి దియా మీర్జా సైతం



మీడియాపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సుశాంత్ సింగ్ అనుమానాస్పద మరణంపై అప్పట్లో రియా చక్రవర్తిని దోషిగా చూసే ప్రయత్నం జరిగిందన్నారు. రియా, ఆమె కుటుంబ సభ్యుల పాత్ర ఉందనే కోణంలో మీడియా సైతం వరుస కథనాలు ప్రచురించిందని మండిపడ్డారు. ఆ ప్రచారంతో రియా కుటుంబం అవమానాల పాలైందన్నారు. అయితే, రాజ్‌పుత్ మరణం వెను కెలాంటి కుట్ర లేదని సీబీఐ తేల్చిందని గుర్తు చేశారు. అప్పట్లో ఆమెను నిందితురాలిగా చూపించే ప్రయత్నం చేసినందుకు రియా, ఆమె కుటుంబానికి మీడియా క్షమాపణలు చెప్పాలని దియా మీర్జా డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. మీడియా కథనాలే కాక, కొన్ని రాజకీయ ప్రయోజనాలు కూడా రియాను బలికొన్నాయని విమర్శించారు. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఊహించని విధంగా ముంబైలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. 14 జూన్ 2020న బాంద్రాలోని తన ఇంట్లో చనిపోయాడు. అయితే మొదట్లో ఈ కేసు ఆత్మహత్యగా భావించి, ఆ తరువాత వచ్చిన ఆరోపణలతో దీనిపై ప్రభుత్వం కూడా సీబీఐతో దర్యాప్తు చేయించింది. ముంబైలోని తన నివాసంలో మృతి చెందిన కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కోర్టుకు క్లోజర్ నివేదిక సమర్పించడంతో వారు ఫైనల్‌గా దీనిని ఆత్మహత్య అని తేల్చారు. ఆత్మహత్యకు ప్రేరేపించడం, దొంగతనం వంటి ఆరోపణలపై ఈ కేసు దర్యాప్తు సాగించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తుకి ఆమోదం తెలపడంతో సుప్రీంకోర్టు కూడా ఈ కేసును సిబిఐతో దర్యాప్తు చేయాలని 19 ఆగస్టు 2020న ఆదేశించింది.

# మన అవార్డులను లాగేసుకుంటున్నారు : దీపికా పదుకొణె



మన దేశంలో ఎంతోమంది ప్రతిభ ఉన్న నటీనటులున్నారనీ, అయితే చాలాసార్లు మనకు రావలసిన అవార్డులను లాగేసుకున్నారని దీపికా పదుకొణె కామెంట్స్ చేశారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేశారు. అందులో ఆస్కార్ గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. "భారతదేశం సినీ చరిత్రలో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. కానీ ఆ సినిమాలకు, ఆ కథలకు, నటీనటుల ప్రతిభకు ఏమాత్రం గుర్తింపు రాలేదు. 'చాలాసార్లు మనకు రావాల్సిన ఆస్కార్‌లను లాగేసుకున్నారు. 'ఆర్‌ఆర్‌ఆర్'లోని పాటకు ఆస్కార్ ప్రకటించినప్పుడు నేను ప్రేక్షకుల్లో కూర్చొని ఉన్నాను. ఆ సమయంలో ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. నిజానికి ఆ సినిమాతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను ఆ సినిమాలో భాగం కూడా కాదు. కేవలం ఒక భారతీయురాలిగా ఇది మన సినిమా అని ఆ క్షణంలో వ్యక్తిగతంగా ఎంతో ఆనందం కలిగింది. ఆ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేను. 'ది బ్రూటలిస్ట్' చిత్రానికి గాను ఈ ఏడాది అడ్రియన్ బ్రాడీ ఉత్తమ నటుడిగా ఆస్కార్ గెలిచినందుకు నేను సంతోషించాను" అని అన్నారు. 2023 ఆస్కార్ వేడుకలో 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని నాటునాటుని పాటనుఉ దీపిక ప్రేక్షకులకు పరిచయం చేశారు. 'డు యూ నో నాటు?' తెలియకపోతే ఇప్పుడు తెలుసుకుంటారు. 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం నుంచి 'నాటు నాటు' ఇదే..' అంటూ దీపిక ఈ పాటను పరిచయం చేయడం విశేషం.

# ఆమె అందానికి హద్దులు లేవు



అందాల ముద్దుగుమ్మ బాలీవుడ్ నటి దిశా పటానీ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. లోఫర్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ చిన్నది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు అంతగా అవకాశాలు రాలేదు. కానీ బాలీవుడ్‌లో మాత్రం ఈ బ్యూటీ వరస సినమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. గ్లామర్ పాత్రలతో కుర్రకారును మాయ చేస్తుంది. అయితే తాజాగా ఈ అమ్మడు తన ఇన్ స్టాలో పలు ఫోటోలు పోస్టు చేసింది. అందులో ఐపీఎల్ ఓపెనింగ్ అంటూ షేర్ చేసిన ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దిశా తాజాగా ఐపీఎల్ 2025 ఓపెనింగ్ సెరోమణిలో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. క్రిస్టల్స్‌తో తయారు చేయించిన డ్రెస్‌లో తన అందాలను ఆరబోతస్తూ, డ్యాన్స్ పుర్ఫామెన్స్‌తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతుండటంతో, దిశా పటాని అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.



# లుక్స్‌పై కాకుండా.. పనితనంపై దృష్టిపెట్టండి..

## మిల్కీ బ్యూటీ కామెంట్‌పై తమన్నా రియాక్షన్

తమన్నా తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. ఈ అమ్మడు విజయ్ వర్మతో డేటింగ్ చేస్తోంది. అయితే గతంలో తమన్నా తనను మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ తో పిలవొద్దు అని చెప్పింది. తనకు మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ ఇవ్వొద్దు అని తెలిపింది. తాజాగా మరోసారి మిల్కీ బ్యూటీ ట్యాగ్ గురించి ప్రస్తావించింది. తమన్నా భాటియాను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం గురించి ఆమె ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఓదెల 2' సినిమా ప్రమోషన్ సందర్భంగా తమన్నాను ఓ రిపోర్టర్ ఇలా అడిగారు: "ఒక మిల్కీ బ్యూటీలో శివశక్తి ని చూడాలని ఎలా అనిపించింది.?" దీనికి తమన్నా స్పందిస్తూ, తనను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం తనకు సమస్య కాదని, అయితే తన పాత్రల ద్వారా తన సామర్థ్యాన్ని చూపించడంపైనే ఎక్కువ దృష్టి పెడతానని చెప్పింది. ఆమె మాటల్లో, "నన్ను మిల్కీ బ్యూటీ అని పిలవడం గురించి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ నేను ఈ సినిమాలో శివశక్తి పాత్రను పోషిస్తున్నాను, ఇది ఒక ఆధ్యాత్మిక శక్తితో కూడిన పాత్ర. నా పాత్రల ద్వారా నా నటనా సామర్థ్యాన్ని, వైవిధ్యాన్ని చూపించడమే నా లక్ష్యం." అని తెలిపింది. ఆమె తన లుక్స్‌పై కాకుండా తన పనితనంపై దృష్టి పెట్టాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేసింది తమన్నా.

## ఎస్సారెస్పీ స్థిరీకరణతో పంటలకు భరోసా

- ఆ దిశగా చర్యలు అవసరమన్న ఎమ్మెల్యే



**నిజామాబాద్, మార్చి24( వెలుతురు):**
శ్రీరాంసాగర్ స్థిరీకరణతో రైతులకు మేలు జరుగనుందని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తెలిపారు. దీంతో ఆయకట్టు పెరగడంతో పాటు అనుకున్న పంటలు వేసుకునే వెసలుబాటు రానుందన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు.గత ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మించక పోవడంతోనే రైతులు ఆత్మహత్య లు చేసుకున్నారని, ఆ పాపం వారిదేనన్నారు. ఆనాడు అక్రమంగా పులిచింతల, పోతిరెడ్డిపాడు లాంటి ప్రాజెక్టులను కట్టి ఆంధ్రాకు అక్రమంగా నీళ్లు తరలిస్తుంటే మీ పౌరుషం ఏమైందని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టులను పండబెట్టి ఆంధ్ర ప్రాజెక్టులను కడుతున్నప్పుడు ఎక్కడ పోయింది ఈ ఆవేశం అని ప్రశ్నించారు. తెలంగాణలో పెట్టాల్సిన విద్యుత్ ప్రాజెక్టులను విజయవాడ, కడపల్లో పెడుతున్నప్పుడు ఎందుకు మూగబోయింది నిలదీశారు. పాలకులను ఆనాడే నిలదీసి ఉంటే ఇప్పటికే మన ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. అరవై ఏండ్లలో సాధించని ఎన్నో విజయాలు నాటి సిఎం కెసిఆర్ సాధించారన్నారు. చిల్లర రాజకీయ విమర్శలు ప్రజలు కోరుకోవడం లేదని, కాంగ్రెస్ పాలకులు హుందాగా వ్యవహరించాలని అన్నారు. కాంగ్రెస్ పాలనపట్ల ప్రజల్లో భ్రమలు తొలిగాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఇప్పుడు మాజీ సిఎం కేసీఆర్ పాలన గుర్తొస్తున్నదని అన్నారు. పదేళ్లపాటు బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధికి కెసిఆర్ పాటుపడ్డారని, 16 నెలలుగా ప్రతిపక్ష పాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేస్తున్నా మార్పు కనిపించడం లేదన్నారు. భాజపా, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని మోదీ, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేశాయని వేముల ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎవరిని అడిగినా కేసీఆర్ సీఎంగా ఉంటే బాగుండేదని అంటున్నారని చెప్పారు. వచ్చే నెలలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ సభ విజయవంత్ కోసం బిఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

## వడగళ్ల రైతులను ఆదుకోవాలి

- నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి
- మక్క కంకులు, మామిడి పిందెలతో బిజెపి ఆందోళన



**హైదరాబాద్,మార్చి24( వెలుతురు):**
అసెంబ్లీకి బిజెపి సభ్యులు మక్క, జొన్న కంకులతో ర్యాలీగా వచ్చారు. రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాలవర్షాలతో నష్టపోయని రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలకు భారీగా పంట నష్టం వాటిల్లిందని, రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వడగండ్లు ,ఈదురు గాలుల కారణంగా వరి, మామిడి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాల, వడగండ్ల కారణంగా కరీంనగర్, నిజామాబాద్ నష్టం వాట్టిందని ఆరోపించారు. అయితే వరి, మక్క కంకులతో రావడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బిజెపి సభ్యులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ముఖ్యంగా వరి, మక్కజొన్న పంటలు నేలకొరిగాయి. పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. ఇటీవల కురిసిన వడగండ్ల వానతో పంటలు దెబ్బ తిన్నాయి. వారం, పది రోజుల్లో కోతకొచ్చే పైర్లు నేలవాలాయి. మక్కజొన్నతో పాటు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. సాగునీటి కష్టాలను అధిగమించి పంటలను కాపాడుకున్న రైతులను అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బ కొట్టాయి. చేతికొచ్చిన పంట ఎటూ కాకుండా పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు...వడగండ్లు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరిత్యం రైతన్నలకు గుండెకోతను మిగిల్చింది. గత రెండు రోజులుగా ఈదురుగాలులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలకు అనేక జిల్లాల్లో విపరీతంగా పంట నష్టం వాటిల్లింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈదురుగాలులకు విద్యుత్ లైన్లు నేతలకొరిగాయి. మరికొద్ది రోజుల్లో కోతలకు వచ్చే వరిపంట దెబ్బతింది. మామిడి పిందెలు,కాయలు నేలరాలాయి. మొక్కజొన్న, కర్బూజ పంటలకు నష్టం వాటిల్లినట్లు- తెలిపారు. జిల్లాల్లో పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న రైతులకు అకాల వర్షాలకు కనీటిపర్యంతం అవుతున్నారు. జరిగిన పంటనష్టాన్ని అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ యంత్రంగం రంగంలోకి దిగింది. ప్రధానంగా మామిడి, వరి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లుగా గుర్తించారు.

## మహనీయుల జయంతి నిర్వహణ కమిటీ ఎన్నిక

**పెద్దపల్లి మార్చి24( వెలుతురు):**
మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీని స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎన్నుకున్నారు. ఇందులో ఉత్సవ కమిటీ చైర్మన్ గా స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావును ఏకగ్రీవం చేసుకోగా, కన్వీనర్లుగా బొంకూరి కైలాసం, మాటూరి దుర్గయ్య, కుక్క చంద్రమొగిలిలను ప్రకటించు కున్నారు. కాగా ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, 11న మహాత్మా జ్యోతి రావు పూలె, 14న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించేందుకు జయంతి ఉత్సవ కమిటీ నియామకం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుమ్మరి అంజయ్య, కుక్క చంద్రమోగిలి, మాటూరి దుర్గయ్య, మహేష్, కండె కరుణాకర్, అరకిల్ల లక్ష్మన్, కల్వల మల్లేష్, నేర్వెట్ల రామస్వామి, కాంపెల్లి చంద్రశేఖర్, కాంపెల్లి మల్లేష్, చంటి గణపతి, రామిళ్ల శారద, దేవయ్య, దుస్సా అశోక్, జనగామ జనార్దన్, కల్వల రాజేష్, ఎనగందుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్లతో ఉత్తర తెలంగాణ అతలాకుతలం

- పలు జిల్లాల్లో దెబ్బతిన్న మక్క,మామిడి పంటలు
- ఆందోళనలో పంటనష్టపోయిన రైతులు

**నిజామాబాద్, మార్చి24( వెలుతురు):**
వడగళ్లతో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పలుచోట్ల వరి, మక్క పంటలు దెబ్బతినగా చేతికొచ్చిన మామిడి పంటలు దెబ్బ తిన్నాయి. అధికారుల ప్రాథమిక అంచనాల మేరకు 13 జిల్లాల్లో 11వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లుగా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు నిర్ధారణకు వచ్చారు. మరో రెండు మూడు రోజుల పాటు పంట నష్టం సర్వే పనులు కొనసాగించనున్నారు. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై గ్రామాల వారీగా సమగ్రంగా సర్వే చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఇప్పటికే ఆదేశించారు. రైతుకు నష్టం జరిగిన నివేదికలో సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఈ జిల్లాలో 519 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని మండలాల్లో పంట నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. నిజామాబాద్ జిల్లాలో బోధన్, రూరల్ నియోజకవర్గాల్లో వడగండ్లు, ఈదురుగాలులతో



పంటలకు నష్టం జరిగింది. బలమైన గాలులకు ధాన్యం గింజలు నేలరాలాయి. నిన్నమొన్నటి వరకూ సాగునీటి కష్టాలను తట్టుకుని పంటలను కాపాడుకున్న రైతుల ఆశలపై ఆకాల వర్షం దెబ్బతీసింది. అకాల వర్షం ఊహించని రీతిలో దెబ్బ కొట్టింది. బోధన్, కోటగిరి, పోతంగల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో పంట నష్టం సంభవించింది. కామారెడ్డి జిల్లాలో 25 ఎకరాల్లో మక్క దెబ్బతిన్నట్లు గుర్తించారు. గాంధారి మండలం రాంలక్ష్మన్పల్లి, మాత్సంగెం, భిక్కనూరు మండలం అంతంపల్లి, రామేశ్వరపల్లి శివారు, సదాశివనగర్ మండలం, అడ్లూర్ ఎల్లారెడ్డి శివార్లలో మక్క పంట నెలకొరిగింది. దోమకొండ, భిక్కనూరు, కామారెడ్డి, సదాశివనగర్, గాంధారి మండలాల్లో కొద్ది పాటి వర్షం పడగా, రాజంపేటలో వడగండ్లు పడ్డాయి. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 350 ఎకరాల్లో పంటనష్టంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో 598 ఎకరాల్లో జరిగిన నష్టం వల్ల 279 మంది రైతులకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని దాదాపు 336 ఎకరాల్లో జరిగిన పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లాలో ఎక్కువ నష్టం వాటిల్లినట్లు- అధికారులు తెలిపారు. జిల్లాలో దాదాపు 135 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, 78 ఎకరాల్లో జొన్న, 28.2 ఎకరాల్లో మామిడి, 18 ఎకరాల మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో జరిగిన పంటనష్టం వివరాలపై అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు.

# మేడిగడ్డ పాపాలు



**కరీంనగర్, మార్చి24( వెలుతురు):**
మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ నిర్లక్ష్యమే కారణమని నివేదిక తేల్చింది. ఈ మేరకు 257 పేజీలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి విజిలెన్స్ సమర్పించినట్లు సమాచారం. ఈ నివేదికలో పేర్కొన్న అంశాలంటూ కొన్ని విషయాలు బయటకు వస్తున్నాయి.. బ్యారేజీ నిర్మాణంలో కీలకమైన సీకెంట్ పైల్స్ వేయడంలో తీవ్ర లోపం జరిగిందని పేర్కొంది.ప్రైమరీ పైల్స్ వేసిన ఒకట్రెండు రోజుల్లో ఆర్‌సీసీ సీకెంట్ పైల్స్ వేయాల్సి ఉండగా.. నెల నుంచి నెలన్నర తర్వాత వేశారు. సీకెంట్ పైల్స్ ఎలా వేయాలన్నదానిపై నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ-పీఈఎస్ తమ అంతర్గత డాక్యుమెంట్‌నే అమలు చేయలేదు.నీటిపారుదల శాఖకు చెందిన ఫీల్డ్ ఇంజినీర్లు, క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండిపోయారు. ఫీల్డ్ ఇంజినీర్లకు సీకెంట్ పైల్స్ గురించి అవగాహన లేదు. దీని మీద ఉన్నతస్థాయి ఇంజినీర్లు పర్యవేక్షణ చేయలేదు.సీడీవో ఆమోదించిన డ్రాయింగులను అమలు చేయలేదు. లోపభూయిష్ఠ నిర్మాణం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సీకెంట్ పైల్స్ నిర్మాణంలో లోపం వల్ల రాఫ్ట్ కింద పైపింగ్ ఏర్పడి గుంతలు ఏర్పడ్డాయి. ఈ కారణంగానే అంతిమంగా ఏడో బ్లాక్ కుంగింది.బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ చర్యలు కూడా కారణమని విజిలెన్స్ తమ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లడానికి కారణమైందని భావిస్తున్నారు. 2021 డ్యాం సేఫ్టీ చట్టం, పీడీపీపీ చట్టం-1984, పీసీ యాక్టు-1988, ఐపీసీలోని 120(బీ), 336, 409, 418, 423, 426 ప్రకారం సంస్థపై క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి సిఫార్సు చేసింది. మేడిగడ్డ ఏడో బ్లాకు స్థానంలో కొత్తది నిర్మించడానికి అయ్యే వ్యయాన్ని నిర్మాణ సంస్థ నుంచి వసూలు చేయాలని సూచించింది. క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు సిఫార్సు చేసిన 17 మంది ఇంజినీర్లపైనా ఈ చట్టాల ప్రకారమే చర్య తీసుకోవాలని సూచించింది.ప్రభుత్వ ప్రయోజనాలకు భిన్నంగా ఇంజనీర్లు చేశారు. పని పూర్తికాకుండానే పూర్తయినట్లు సర్టిఫికెట్ ఇవ్వడం, బ్యారేజీకి మరమ్మతులు చేయకున్నా పట్టించుకోకపోవడం ప్రభుత్వాన్ని ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టింది. ఇంజినీర్లు, కాంట్రాక్టు సంస్థ కలిసి ప్రభుత్వ ప్రయోజనాలకు భిన్నంగా కుట్ర చేసినట్లు స్పష్టమవుతోంది. పరిపాలనా అనుమతి ఇచ్చిన దానికన్నా డీవియేషన్ అదనంగా పెరిగితే 15 శాతం వరకు ప్రభుత్వానికి సమాచారమిచ్చి చీఫ్ ఇంజినీరే సవరించిన సాంకేతిక అనుమతి ఇవ్వొచ్చు. అయితే మొదటిసారి సవరించిన అంచనా ఆమోదం పొందకముందే ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా చీఫ్ ఇంజినీర్ 15 శాతం డీవియేషన్‌కు ఆమోదం తెలిపారు. మొదట సవరించి ఇచ్చిన అంచనాలో ఉన్న కొన్ని పనులు చేయలేదు.అయితే అంచనాలో లేని పనులను చేసి బిల్లులు పొందారు. కొన్ని మంజూరు చేసిన క్వాంటిటీస్ కన్నా ఎక్కువ చేసి బిల్లులు తీసుకున్నారు. రూ.1,343.76 కోట్ల డీవియేషన్‌కు చీఫ్ ఇంజినీర్ ఆమోదం తెలిపారు. 2018 జూన్ 23న రూ.3,260 కోట్ల సవరించిన అంచనాకు ఆమోదం రాగా, అంతకుముందే 2018 జూన్ 14న రూ.1,343.76 కోట్ల డీవియేషన్‌ను చీఫ్ ఇంజినీర్ ఆమోదించారు. క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి 1,88,257 క్యూబిక్ మీటర్ల టెస్ట్ రిజిస్టర్లు లేవు. ఇందులో భారీగా అవకతవకలు జరిగాయి.కాఫర్‌డ్యాం నిర్మాణానికి అంచనా వ్యయం తొలుత రూ.12.95 కోట్లు ఉండగా, 2018 జూన్ 23న మొదట సవరించిన అంచనాలో రూ.11.64 కోట్లకు తగ్గింది. రెండోసారి సవరించిన అంచనాలో రూ.61.21 కోట్లకు చేరింది. కాఫర్‌డ్యాంకు సంబంధించిన వివరాలు ఎక్కడా నమోదు చేయలేదు. విజిలెన్స్ రికార్డులు సీజ్ చేసే సమయంలో ఎంబీ-23, పేజీ-11లో పొందుపరిచారు. తర్వాత రికార్డు చేసిన 46,851 క్యూబిక్ మీటర్ల పనిని రద్దు చేశారు.బ్యారేజీ ప్రారంభం జరిగిన తర్వాత కాఫర్‌డ్యాం వ్యయాన్ని భారీగా పెంచి సవరించిన రెండో అంచనాను ఆమోదించడం నిధులను దుర్వినియోగం చేయడం, కాంట్రాక్టర్‌కు అయాచిత ప్రయోజనం కలిగించడానికేనని స్పష్టం చేసింది. ఈ నివేదికలోని అంశాల ఆధారంగా, మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో జరిగిన లోపాలు, అక్రమాలకు కాంట్రాక్టు సంస్థ, ఇంజినీర్ల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది.

### ఆఫీసర్లపై క్రిమినల్ కేసులు

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనలో బాధ్యులను చేస్తూ.. 17 మంది ఇంజనీర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సజెస్ట్ చేసింది. సస్పెన్షన్ లాంటి చర్యలు సరిపోదని భావించింది. అడుగడుగునా ఆ ఇంజనీర్ల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ఉందని గుర్తించింది. అందుకే వారిపై ఏకంగా క్రిమినల్ చర్యలకే సిఫార్సు చేయడం మామూలు విషయం కాదు.ఆ 17 మంది కాకుండా.. మరో 30 మందిపై డిపార్ట్‌మెంటల్ యాక్షన్ తీసుకోవాలని సూచించింది. ఈ లిస్ట్‌లో కాళేశ్వరం మాజీ %జుచీజ% నల్లా వెంకటేశ్వర్లు లాంటి టాప్ అధికారితో పాటు.. గతంలో %ూజు% స్థాయిలో పనిచేసిన రమణారెడ్డి, ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉన్న తిరుపతిరావు తదితరులు ఉన్నారు. దోషులుగా తేలిన 30 మంది ఇంజనీర్లలో వేరు వేరు విభాగాలకు చెందిన %ఙజుజు%లు, %ూజుజు%లు ఉన్నారు.మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీకి కారణమంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తప్పుబట్టిన ఆ 47 మంది ఇంజనీర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవాలా అనే దానిపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు చర్చిస్తున్నట్టు సమాచారం. కఠిన చర్యలకే మొగ్గు చూపాలా? వారి పదోన్నతులు ఆపేయాలా? ప్రభుత్వం సలహా తీసుకోవాలా? కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ రిపోర్ట్ కూడా వచ్చే వరకు ఆగాలా? ఇలా రకరకాల కోణాల్లో ఆలోచిస్తున్నారని తెలుస్తోంది.కేవలం ఇంజనీర్లపైనే కాదు.. మేడిగడ్డ బ్యారేజీని నిర్మించిన ఎల్ అండ్ టీ సంస్థపైనా యాక్షన్ తీసుకోవాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూచించింది. అయితే, మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటులో తమ తప్పేమీ లేదని %ాడు% కంపెనీ మొదటినుంచీ వాదిస్తోంది. ప్లేస్ అండ్ ప్లాన్ డిసైడ్ చేసింది అప్పటి కేసీఆర్ సర్కారేనని.. తాము కేవలం నిర్మాణం మాత్రమే చేశామని చెప్పుకొస్తోంది. బ్యారేజీ నాణ్యతలో ఎలాంటి లోపం లేదని.. డిజైన్ ప్రాబ్లమ్ వల్లే బ్యారేజీ కుంగి ఉంటుందనేది ఎల్ అండ్ టీ వాదన. అందుకే, నిర్మాణ సంస్థ చెప్పినదాని ప్రకారమైనా.. విచారణలో బయటకు వస్తున్న విషయాల మేరకైనా.. మేడిగడ్డ డ్యామేజీలో పాపం అంతా కేసీఆర్‌దేనని స్పష్టమవుతోంది. ఎంక్వైరీ కంప్లీట్ అయితేగానీ అసలు దోషులెవరో తేలదు. ఆనాటి సర్కారు ఆడిచ్చినట్టూ ఆడిన అధికారులకు సైతం చిక్కులు తప్పట్లేదు.

# కేసీఆర్ ధీమా....ఏంటీ

**హైదరాబాద్, మార్చి24( వెలుతురు):**
మళ్లీ నేనే సీఎం.. రాస్కో సాంబా.. అంటూ గబ్బర్‌సింగ్ రేంజ్‌లో డైలాగులు కొడుతున్నారు కేసీఆర్. ఫాంహౌజ్‌లో తనను కలిసిన బీఆర్ఎస్ నాయకుల ముందు మాటల గారడీ చేస్తున్నారా? కేడర్‌ను కాపాడుకునేందుకు తనదైన స్టైల్‌లో కన్ఫ్యూజ్ చేస్తున్నారా? మాయల మరాఠీ, టక్కుటమారం విద్యలు ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్ చెప్పే ముచ్చట్లు.. ఆయన ముచ్చట తీర్చేనా?కేసీఆర్ లేటెస్ట్ కామెంట్స్ పొలిటికల్‌గా కాక రేపుతున్నాయి. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు సీఎం అయ్యేవారే కాదని.. తాము మాత్రం సింగిల్‌గా పవర్‌లోకి వస్తామని చెప్పారు. ఆనాడు మోదీ తన మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం తాను ఎక్కడా వెనకడుగు వేయలేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆరోపించారు. బెల్లం ఉన్న దగ్గరికే ఈగలు వస్తాయని.. ఇప్పుడు తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు.కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క కస్సున లేచారు. బీఆర్ఎస్ కార్యకర్తలను ఊహాలోకంలో ఉంచండి.. మీరేమో ఫాంహౌజ్‌లోనే ఉండండి అంటూ సెటైర్లు వేశారు. మీరు ఎన్ని కలలు కన్నా.. అధికారంలోకి రావడం అసంభవం అని తేల్చి చెప్పారు సీతక్క.అటు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం గులాబీ బాస్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని.. కేసీఆర్ పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు. సింగిల్‌గానే కాదు.. కేసీఆర్ బీజేపీతో జతకట్టినా గెలవలేరని.. మళ్లీ అధికారం కాంగ్రెస్ పార్టీదేనని తేల్చి చెప్పారు. ఫాంహౌజ్‌లో ఉండి కేసీఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ సృష్టించిన ఆర్థిక విధ్వంస పునాధుల మీద.. రైజింగ్ తెలంగాణను పునర్ నిర్మిస్తున్నామని కాంగ్రెస్ చీఫ్ తెలిపారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూసి బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. కుటుంబం కోసం తెలంగాణ ప్రయోజనాలను పదేళ్ల పాటు ప్రధాని మోదీ ముందు తాకట్టు పెట్టారని మండిపడ్డారు మహేశ్ కుమార్ గౌడ్.రాజకీయ విమర్శలు ఎలా ఉన్నా.. కేసీఆర్ వైఖరి మాత్రం ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీకి రాకున్నా, ప్రజల్లోకి వెళ్లకున్నా.. ఫాంహౌజ్‌లో మకాం వేసి రాజకీయ మంటలు రాజేసే ప్రయత్నం గట్టిగా చేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. మళ్లీ గెలుస్తామని.. తాను మరోసారి ముఖ్యమంత్రి అవుతానంటూ.. కేసీఆర్ మైండ్ గేమ్ అడుతున్నారని అంటున్నారు. అమావాస్యకో, పున్నమికో.. ఎర్రవల్లి ఫాంహౌజ్‌కు పార్టీ నేతలను రప్పించుకోవడం.. వచ్చేది మన ప్రభుత్వమే అంటూ వారికి భరోసా ఇవ్వడం కేసీఆర్‌కు రొటీన్ ప్రోగ్రామ్‌గా మారింది.కాంగ్రెస్‌లో ఏదో అయిపోతోంది.. అన్నివర్గాల్లో వ్యతిరేకత వస్తోంది.. అంటూ ఫేక్ ప్రచారాన్ని ప్రజలపై బలంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని చెబుతున్నారు. ఈ



కుట్రను గుర్తించే.. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సోషల్ మీడియా చేస్తున్న ఫేక్ ప్రచారంపై ఫైర్ అవుతున్నారు. దోచుకుని దాచుకున్న బ్లాక్ మనీతో కేటీఆరే ఇదంతా చేయిస్తున్నారని మండిపడుతున్నారు. కేటీఆర్ సోషల్ మీడియాలో.. కేసీఆర్ ఫాంహౌజ్‌లో.. ఇద్దరూ కలిసి రేవంత్ సర్కార్‌ను బద్నామ్ చేసే కుతంత్రం అమలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు కాక మీదున్నాయి. మళ్లీ తానే సీఎం అవుతానంటూ కేసీఆర్ చేస్తున్న ఈ కామెంట్స్ మైండ్ గేమ్ మినహా మరోటి కాదని.. బీఆర్ఎస్‌కు అంత సీన్ లేదని.. వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమేనని తేల్చిచెబుతున్నారు హస్తం నేతలు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com